# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 11, జులై 2024 16 పేజీలు


జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా

# భూసేకరణ పూర్తి చేయాలి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్

2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా భూసేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జాతీయ రహదారుల భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

16లో...

# విద్యాశాఖ నిర్లక్ష్యం



- తెరుచుకోని రెండు కస్తూర్బా పాఠశాలలు
- బీర్‌పూర్ బుగ్గారం మండలాలకు ప్రభుత్వ అనుమతులు వచ్చి రెండు సంవత్సరాలు
- గత సంవత్సరం ఇతర పాఠశాలలకు విద్యార్థుల తరలింపు
- ఈ సంవత్సరం 80 మంది విద్యార్థులు పేర్లు నమోదు
- బిల్డింగ్ దొరకడం లేదంటూ అధికారుల దాటవేత
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

2లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేయాలని అనుమతులు ఇచ్చి ఆదేశాలు జారీ చేసినప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి పాఠశాలలు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.






మహ్మద్ హుస్సేన్ అక్రమ అరెస్టును

## తీవ్రంగా ఖండిస్తున్నాం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలను వ్యతిరేకించండి
- భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఆనాడు అనగారిన ప్రజల కోసం.. ఉద్యమబాటలో ప్రజలతో కలిసి రాజీలేని పోరాటం చేసిన మహ్మద్ హుస్సేన్.. నేడు 73 సంవత్సరాల వృద్ధాప్యంలో సాధారణ జీవితం గడుపుతున్న సమయంలో జమ్మికుంటలో కిడ్నాప్ చేసి, మందమర్రి రామకృష్ణాపూర్‌లో అరెస్టు చేసామంటూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పోలీసులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ బుధవారం విలేకరులకు పంపిన సుదీర్ఘ ఉత్తరంలో పేర్కొన్నారు.



16లో...










# మహ్మద్ హుస్సేన్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు అక్రమ అరెస్టులను ఖండించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి అంటూ జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు. మందమర్రి రామకృష్ణాపూర్ ఏరియాలో గత రెండు నెలల నుండి సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పున: నిర్మాణం కోసం మావోయిస్టు భావాజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని కరపత్రాలు పంచుతున్నారనే నేపంతో మంచిర్యాల పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధేశాల మేరకు హుస్సేన్‌ను చట్టవిరుద్ధంగా అదుపులోకి తీసుకున్నారని మావోయిస్టు నేత తన లేఖలో ఆరోపించారు. మహ్మద్ హుస్సేన్ 10సంవత్సరాల క్రితమే జైలు నుండి విడుదలై సాధారణ జీవితం గడుపుతున్నాడని, ఈ వృద్దాప్య ంలో హుస్సేన్‌ను కిడ్నాప్ చేసి, ఆ తర్వాత అరెస్టుగా పోలీసులు చూపుతున్నారని, ఆర్కె-1 మైన్‌రోడ్ ప్రాంతంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఆధేశాలతో మందమర్రి సిఐ, ఎస్సైలు పెట్రోలింగ్ చేస్తుండగా, భుజానికి బ్యాగ్ వేసుకుని కనిపించిన వ్యక్తిని అపడానికి ప్రయత్నించగా, పారిపోవడానికి ప్రయత్నించాడని, అతనిని అదుపులోకి తీసుకుని బ్యాగ్‌ను పరిశీలించగా, డాక్యుమెంట్లు, కరపత్రాలు, వాల్ పోస్టర్‌లు దొరికినట్లుగా పోలీసులు పిట్టకథలు సృష్టించడం చట్టం ఎలా అవుతుందని మావోయిస్టు నేత తన లేఖలో ప్రశ్నించారు. 10 సంవత్సరాలుగా జమ్మికుంటలో తన అన్న కుమారుని వద్ద సాధారణ జీవనం గడుపుతున్న మహ్మద్ హుస్సేన్‌ను మావోయిస్టుగా పోలీసులు ముద్రవేయడం ప్రజలు నమ్మరని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. గత జనవరి నెలలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశీయ, విదేశీ కార్పోరేట్లతో ఎన్నడులేని విధంగా 37వేల 870కోట్ల పెట్టుబడులను ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ ఒప్పందంలో ఆధానీ గ్రూప్ వాటానే 12వేల 400కోట్ల పెట్టుబడి ఉందని, విద్యుత్, డేటా సెంటర్, ఎరో స్పేస్, డిఫెన్స్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ తదితర రంగాలలో ఆధానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతుందని, అందులో భాగంగానే దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ (టిజిఎస్‌పిడిఎల్) పలుసర్కిల్‌లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ఒప్పందం అక్కడ కూదుర్చుకున్నారని, ఇప్పటికే పాతబస్తీలో విద్యుత్ బకాయిల వసూళ్లను ఆధానీ సంస్థకు అప్పగించారని, విద్యుత్ భూగర్భలైన్లు రేపు వెయ్యబోయే పనులు కూడా ఆధానీకి అప్పగించారని, కార్పోరేట్లతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూదుర్చుకున్న ప్రజావ్యతిరేక విధానాలు అమలవుతున్నాయని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ఆరోపించారు. ప్రైవేటికరణలో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్గత ఒప్పందాలు చేసుకుని, సింగరేణి బ్లాక్‌ల అమ్మకానికి సిద్దమయ్యారని, దీనితో కార్మికులు సింగరేణి బ్లాక్‌ల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టారని జగన్ తెలిపారు. ఈ ఉద్యమాలను నాయకత్వం వహిస్తున్న వారిపై మావోయిస్టులుగా ముద్రవేసి అరెస్టులకు పూనుకుంటున్నారని, రాష్ట్రాన్ని సామ్రాజ్యవాదులకు, బడా కార్పోరేట్లకు తాకట్టు పెట్టడానికే.. వారితో ఒప్పందాలు కూదుర్చుకున్న రేవంత్‌రెడ్డి సింగరేణి బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటీకరించడానికి ఉద్యమకారులను అరెస్టులు చేస్తున్నారని జగన్ తన లేఖలో ఆరోపించారు. డిఎస్సి ఉద్యోగాల కోసం, పరీక్షలకు ప్రిపేర్ కావడానికి ఒక నెల పోస్టుపోన్ చేయమని ప్రభుత్వాన్ని కోరిన విద్యార్థులను అక్రమ అరెస్టులు చేసి, కేసులు పెట్టారని ఆయన అన్నారు. దండకారణ్యంలో కగార్ ఆపరేషన్ పేరుతో జరుగుతున్న మారణహోమాన్ని చూసి చలించిపోయి, ఈ నరమేదాన్ని అపమని, ఈ జల్, జంగల్, జమీన్ మాది అని, స్ఫూర్తిని కల్పించే నాటకంలో 5సంవత్సరాల వయస్సున్న పిల్లలు మానవత్వంతో ఆపరేషన్ కగార్ అపమని ప్లకార్డులతో తిరుగుతున్న దృశ్యాలను ఎస్‌బి పోలీసులు దొంగచాటున వీడియోలు చిత్రకరించి, చిన్నపిల్లలను కూడా వదలకుండా ఆ చిన్నారుల తల్లిదండ్రులను కిడ్నాప్ చేసి, బెదిరింపులకు గురిచేసి వదిలారని జగన్ తన లేఖలో దుయ్యబట్టారు. మావోయిస్టులను నిర్మూలించడానికి అదనపు సాయుధ బలగాలు నిధులు కావాలని, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ క్యాంపులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చెర్ల మండలం, కొండవాయి గ్రామంలో, ములుగు జిల్లా, వెంకటాపూరం మండలం అలబాక గ్రామంలో ఏర్పాటు చేయాలని, వామపక్ష తీవ్ర జిల్లాలుగా గతంలో ఉండి, ఇప్పుడు తొలగించిన మూడు జిల్లాలను సెక్యూరిటీ రిలేటెడ్ ఎక్స్‌పెండేచర్ (ఎస్ఆర్) స్టేటస్‌ను తిరిగి కొనసాగించాలని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి ముఖ్యమంత్రి బట్టివిక్రమార్కలు కోరడం జరిగిందని, మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రజలారా.. కొద్దిమంది దోపిడివర్గాల ప్రయోజనాల కోసం, ప్రజల ప్రజాస్వామిక హక్కులపై జరుగుతున్న పాశవిక దాడులను మేదావులు, ప్రజాస్వామిక వాదులు, పౌరహక్కుల సంఘాలు, ప్రజాహితం కోరుతున్న పౌరులందరూ, ఈ అక్రమ ఆరెస్టులను ఖండించాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు.

# విద్యాశాఖ నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం గత 2023-24 సంవత్సరంలోనే 21 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించగా ఆ సంవత్సరంలోనే 19 పాఠశాలలు ఏర్పాటు రెండు పాఠశాలలు మాత్రం ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు. 2023-24 సంవత్సరంలోనే జగిత్యాల జిల్లాలోనే బుగ్గారం, బీర్‌పూర్ మండలాలకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. కానీ సంబంధిత విద్యాశాఖ అధికారులు గత సంవత్సరంలో బీర్‌పూర్ మండలంలో 6 నుండి 8 తరగతి వరకు 20 విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో గత సంవత్సరం బిల్లింగ్ కిరాయికి దొరకడం లేదని ఆ విద్యార్థులను సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చేర్పించారు. అలాగే 2023-24 సంవత్సరంలో బుగ్గారం మండలంలో 15 అడ్మిషన్లు కాగా మండలంలో బిల్డింగ్ కిరాయికి దొరకడం లేదని విద్యార్థులకు గొల్లపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు తరలించి అక్కడ అడ్మిషన్లు తీసుకున్నారు. కాగా ఈ సంవత్సరం 2024-25 విద్యా సంవత్సరంలో బీర్‌పూర్ మండలంలో 48 మంది అడ్మిషన్లు తీసుకోగా బుగ్గారం మండలంలో 35 మంది వరకు విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. కాగా బీర్‌పూర్ బుగ్గారం మండలాల్లో ఇప్పటికీ ప్రభుత్వ స్థలం లేదని బిల్డింగులు కిరాయికి దొరకడం లేదని ఇప్పటి వరకు పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రయత్నించకుండా దాటవేస్తున్నారని ఆయా మండలాల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సంబందిత అధికారులు స్థలం లేదని బిల్డింగ్ కిరాయి దొరకడం లేదంటూ సరికాదని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా పాఠశాలలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రెండు సంవత్సరాల క్రితమే అనుమతులు వచ్చిన కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలకు ప్రభుత్వ స్థలం ఎంపిక చేసి నూతన బిల్డింగ్ ఏర్పాటుచేసి లేనిచో ఎవరిదైనా బిల్డింగు అద్దెకు తీసుకొని బుగ్గారం, బీర్‌పూర్ ండలాల్లో కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని దీంతో విద్యార్థులకు చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని లేనిచో విద్యార్థుల చదువు మాన్పించాల్సి వస్తుందని ఆయా మండలాల విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

**కేజిబివి పాఠశాలలను వెంటనే ఏర్పాటు చేయాలి**

**నూర వినోద్, తుంగూర్**



బీర్‌పూర్ మండలంకు మంజూరు చేయబడిన కెజిబివి పాఠశాల నేటికి ప్రారంభంనకు నోచుకోకపోవడం వలన మండలంనకు సంబంధించిన నిరుపేద విద్యార్థినులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**నిరుపేద విద్యార్థులకు న్యాయం చేయాలి**

**మహిపాల్‌రెడ్డి, గోపులాపూర్**



2023లో ప్రారంభించవలసిన కెజిబివి ఇప్పటికే కార్యరూపం దాల్చకపోవడం అదికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా చర్యలు చేపట్టి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి.

# జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా భూసేకరణ పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...





సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రిజనల్ రింగ్ రోడ్డు ఎక్స్‌ప్రెస్ వే ఉత్తర భాగం, మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ ఎన్‌హెచ్ 163జి, ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల ఎన్‌హెచ్ 63 నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్‌లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ ఎన్‌హెచ్ 163జి జాతీయ రహదారి మన రాష్ట్రంలో దాదాపు 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, దీనికి సంబంధించి 1383 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1284 హెక్టార్ల భూమికి అవార్డు పాస్ చేశామని, 415 హెక్టార్ల జాతీయ రహదారుల అథారిటీకి అప్పటించడం జరిగిందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్‌హెచ్ 163జి పరిధిలో పెండింగ్‌లో ఉన్న 99 హెక్టార్ల భూసేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. ఆర్బిట్రేషన్ ప్రక్రియలో జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో కలెక్టర్‌లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ మంచిర్యాల-వరంగల్ గ్రీన్ ఫీల్డ్ 4 లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పెద్దపల్లిట జిల్లాలో 37 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం జరగనుందని, దీనికి సంబంధించి 204.4 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా, 196.3 హెక్టార్ల భూసేకరణ అవార్డు పాస్ చేశామని, పరిహారంతో రైతులు సంతృప్తి చెందక భూములు అప్పగించడం లేదని, రైతులతో పలు మార్లు చర్చలు జరిపి ఆర్బిట్రేషన్ వచ్చేందుకు ఒప్పించామని అన్నారు. జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేస్తూ, సరైన ఆధారాలతో ఆర్బిట్రేషన్ అవార్డు పాస్ చేస్తామని, జులై నెలాఖరు నాటికి ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, సవరించిన అవార్డులు జారీ చేస్తామని, ఆర్బిట్రేషన్ ప్రకారం పరిహారం విడుదల చేసిన 10 రోజులలో భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగిస్తామని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ ఉన్న 8.1హెక్టార్ల భూసేకరణ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ వి. హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. జగిత్యాల నియోజకవర్గ ఇరిగేషన్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ తెలిపారు.



# సిపిఎస్ విధానం రద్దు చేసి, ఓపిఎస్ విధానం అమలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*

సిపిఎస్ విధానం రద్దు చేసి, ఓపిఎస్ విధానం అమలు చేయాల్సిన ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానం స్థానే ఓపిఎస్ విధానం అమలు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసి, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం లేఖ రాసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతం కాకుండా ఉద్యోగుల సేవలకు ప్రతిఫలంగా సామాజిక భద్రత కల్పించేందుకు పెన్షన్ ఇవ్వాల్సిన సామాజిక బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పకతప్పదన్నారు. ఆదేశిక సూత్రల్లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను పరిగణలోకి తీసుకొని, వారి సమస్యలు పరిష్కరించి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో సైతం పేర్కొన్నట్లుగా పెన్షన్ స్కీం స్థానే ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానం అమలు చేసేందుకు పూర్తిస్థాయిలో అధ్యయనం చేపట్టి, విశ్రాంత ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించటంతో పాటు, ఆత్మ గౌరవంతో జీవించగలిగే పరిస్థితులు నెలకొల్పేందుకు తగుచర్యలు చేపట్టగలరని పేర్కొన్నారు.

# రోడ్డు డ్రైనేజీ మరమ్మత్తులు చేయాలని చైర్మన్ జ్యోతికి వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పట్టణంలోని తహశీల్ చౌరస్తా నుండి టవర్ వరకు గల రోడ్డు,డ్రైన్ మరమ్మత్తు చేయాలని మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌కు 35వ వార్డు కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీరఘు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ తహశీల్ చౌరస్తా నుండి టవర్ వరకు గల రోడ్డు గుంతలతో దుబ్బతో ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.మిషన్ భగీరథ కొరకు తవ్వి దాదాపు మూడు సంవత్సరాల కాలం అయిన నల్లా కనెక్షన్లు ఇవ్వక సంబంధిత తవ్విన స్థలంలో ప్యాచ్లు చేయక అక్కడ వర్షం పడినప్పుడు గుంతలలో నీళ్లు నిలిచి గుంత ఏర్పడక బండ్లు పడిన సందర్భాలు ఎన్నో వర్షం పడిపోయిన తర్వాత ఆరోడ్డుపై ఉన్న సన్నపు దుబ్బ షాప్ యజమానులకు,అక్కడ నివసించే ప్రజలకు,దుమ్ముతో డస్ట్ ఎలర్జీ స్టార్ట్ అయి జలుబు,అస్తమాలాంటి కొత్త వ్యాధులు వస్తున్నాయి .తవ్విన వాటిని పూర్తిస్థాయిలో పూర్చక పోవడం వల్ల బండ్లు వెళ్లినప్పుడు రాళ్లు ఎగిరి వచ్చి షాప్ అద్దాలు కూడా పగిలినవి.రోడ్డుపై నడిచే ప్రజలకు రాళ్లు తగలడంలాంటివి జరుగుతున్నాయి.దాదాపు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లకు, కమిషనర్లకు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లిన ఈ సమస్య పరిష్కారం కావడం లేదు.మీరు ఆప్రాంతా నివాసి అయిన దృష్ట్యా ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుట కొరకు భగీరథ కనెక్షన్లు ఇప్పించి వెంటనే రోడ్లు వేసినట్లయితే సమస్య కూడా పరిష్కారం అవుతుంది.చౌరస్తా నుండి టవర్ వరకు గల డ్రైనేజీ గత 40 సంవత్సరాల క్రితం కట్టినది డ్రైన్ వాటర్ రోడ్డు పైకి వచ్చిన సందర్భంలో కచ్చా నాళా కొట్టినాం కానీ ఆరోడ్డులో డ్రైన్‌కు కనెక్టివిటి చేయక పోయేసరికి ఆ కచ్చా నాళాలో డ్రైన్ వాటర్ ఆగి దోమలు తయారవుతున్నాయి.దీన్ని టెండర్ రికాల్ చేసి వెను వెంటనే పనులు అయ్యే విధంగా చర్యలు తీసుకోగలరని పేర్కొన్నారు.



## కల్లెడ సహకార సంఘాన్ని సందర్శించిన నాబార్డు అధికారులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కల్లెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాబార్డు అధికారులు



సందర్శించారు.ఈ సందర్భంగా నాబార్డు డిజిఎం సంఘం యొక్క వ్యాపారులు ఎరువుల,విత్తనాలు అమ్మకం,అప్పుల బట్వాడా వసూళ్లు ఇతర అంశాల గురించి చర్చించి,సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అన్నమనేని సందీప్‌రావు,పిటి ఉష జనరల్ మేనేజర్ నాబార్డు హైదరాబాద్ శ్రీకాంత్ ఎజియం,నాబార్డు హైదరాబాద్,జయప్రకాష్,డిడిఎం,నాబార్డు జగిత్యాల,మెయిజ్ పాషా మేనేజర్ కెడిసిసి జగిత్యాల మేనేజర్ శశిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేసిన డాక్టర్.శైలేంధర్‌రెడ్డి

*సారంగాపూర్,ప్రభాతవార్త :*

సారంగాపూర్ మండలం,రేచపల్లి గ్రామ వాస్తవ్యులు జగిత్యాల పట్టణ ప్రముఖ దంత వైద్యులు ఎడమల శైలేందర్‌రెడ్డి తాతా అయినటువంటి స్వర్గీయ ఎడమల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన



సుప్రసిద్ధ ప్రముఖ వైష్ణవ క్షేత్రం స్వయంభుగా వెలిసినటువంటి శ్రీభూదేవి నీలాదేవి సమేతా జగన్నాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ జగన్నాథస్వామి ఆలయ అభివృద్ధి కొరకు ఆలయ అర్చకులుకు ఒక లక్ష నగదు విరాళం అందజేశారు.ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి విషయంలో ఏ అవసరంలోనైనా సహాయం చేస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,భక్తులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,పాల్గొని డాక్టర్ ఎడమల శైలేంధర్‌రెడ్డిని హృదయపూర్వకంగా అభినందించారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాలలోని గోత్రాల కాలనీ 8వ వార్డులో విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్‌దళ్ జగిత్యాల నగర ఆధ్వర్యంలో బుధవారం వాతావరణం లోని మార్పుల సందర్భంగా వైరల్ డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయి.కాబట్టి పిల్లలకు పెద్దలకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ గుండేటి అర్జున్ పెద్దలకు డాక్టర్ నాగేల్లి కృష్ణతేజ వచ్చిదాదాపుగా పిల్లలు పెద్దలు కలిపి 200 మందికిపైగా వచ్చిన పేషెంట్లకు వైద్య పరీక్షలు చేసి వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా కోశాధికారి మామిడాల రాములు,సహ కార్యదర్శి గాజోజు సంతోష్,సుభాష్ నగర అధ్యక్షులు అరుణ్ కార్యదర్శి ఎదురుగట్ల పరంధాం,తౌటు రాంచంద్రం,భజరంగ్‌దళ్,సంయోజక్ పాదం మహేంధర్ దత్తు,విశ్వ,వెంకటేష్,విగ్నేష్,రాజ్ వివేక్ పాల్గొన్నారు.



## బోనాల పండుగ పోస్టర్ ఆవిష్కరించిన చైర్‌పర్సన్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

మేరు సేవా సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసం పోచమ్మ బోనాల పండుగ పోస్టర్‌ను బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ఆవిష్కరించారు.బుధవారం చైర్‌పర్సన్ నివాసంలో మేరు సేవా సంఘం కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆషాడ మాస పోచమ్మ బోనాల కార్యక్రమంను ఆహ్వానించారు.



## నేరాలు-దారుణాలు

## బదిలీ అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు వీడ్కోలు



సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుముల శంకర్ నారాయణ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి పడిగెల మానస రాజు, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ కందుకూరి రామా గౌడ్, రాంపల్లి ఆనందం హాజరై పదోన్నతితో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గుర్రం అంజయ్య, విజయశ్రీ, గగులోతు రవిలను, సాధారణ బదిలీలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రమాదేవి రాజు, పదశ్రీలకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేకే బర్త్ డే సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా మండలం మండేపల్లిలో గల ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో



వృద్ధులకు మండల కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్; నాయకులు లింగాల భూపతి, నేరెళ్ల నరసింగం, బైరినేని రాము, మచ్చ శ్రీనివాస్, జూపల్లి రాజేశ్వర్ రావు, పెద్దూరు తిరుపతి, మునిగల రాజు, ఆసరి బాలరాజు యాదవ్, చుక్క శేఖర్, మోర లక్ష్మిరాజం, గుగ్గిళ్ల శ్రీకాంత్, వాసు, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మందాటి తిరుపతి యాదవ్, బైరి రమేష్, ఎగుర్ల ప్రశాంత్, భరత్, చోటు, మిరాల శ్రీనివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, పరశురాములు, బాలసాని శ్రీనివాస్, బాలు, కటకం రాజశేఖర్, లింగం రాణి, హారిక రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.





# ఆశాలకు కనీస వేతనం రూ. 26వేలు అందించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎం స్కీంను రక్షించాలని, ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఈ నెల 10న దేశవ్యాప్తంగా జరిగే కోర్కెల దినం నిరసన కార్యక్రమంలో భాగంగా నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ అధ్యక్షురాలు బి.పద్మ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని, ప్రైవేటీకరణ చేయకూడదన్నారు. ఆశాలకు నష్టం కలిగించే పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదన్నారు. 45వ ఐఎల్‌సీ సిఫార్సులను అమలు చేయాలని, ఆశాలకు కనీస వేతనం రూ. 26వేలు పెంచి, పీఎఫ్, ఈఎస్‌ఐలను అమలు చేయాలన్నారు. ప్రతి నెల రూ.10వేల పెన్షన్, ఆశావర్కర్లకు, స్కీమ్ వర్కర్లందరికీ పే కమీషన్ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్‌ని దర్దు చేయాలని, రాష్ట్రంలో 15రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు ఎం.విమల, పి.నాగమణి, రాధిక, మమత, రాజేశ్వరి, జ్యోతి, శారధలతో పాటూ పెద్ద సంఖ్యలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## వనమహోత్సవంలో భాగంగా మొక్కల పెంపకం

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 23వ వార్డులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. మొక్కలు కాపాడినపుడే వృక్షాలుగా మారి ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుందని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, సంగ లింగం, సదానందచారి, ఎంబేరి సత్యనారాయణ, చింత రూపలత, అశోక్, ముజ్‌బిత్, విజయ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ అద్దె బస్సులు నడుపుతున్న డ్రైవర్లకు ప్రాధాన్యత కల్పించాలి

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

ఆర్టీసీ అద్దె బస్సులపైన డ్రైవర్లుగా పనిచేస్తున్న వారందరికీ ఆర్టీసీలో



మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండి. సజ్జనార్, సంబంధిత అధికారులు ఆర్టీసీలో ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా ఆర్టీసీలో గత 10నుండి 15సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన కమిటీ నియామకం

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని వినాయక మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గ సమావేశం స్థానిక మల్లెల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగింది. సంఘ నూతన అధ్యక్షునిగా మార్గం నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా వొలెపు రాజేష్, ఉపాధ్యక్షులుగా కంది రాజేందర్, కోశాధికారిగా మార్గం భగవాన్, కార్యదర్శిగా ముత్యాల ప్రవీణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.



## వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశం

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు వేయడం ప్రారంభమైన దృష్ట్యా నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షలు, ఏ భూమి ఏ పంట వేయాలో రైతులకు వివరించాలని, రైతు రాజుగా ఎదుగేందుకు అధికారులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఏఈఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -కమాన్‌పూర్ తహసిల్దార్ ఆరిపోద్దిన్

**రామగిరి-ప్రభాతవార్త**

కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ వద్ద గురువారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమాన్‌పూర్ తహసిల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి ఆరిపోద్దిన్ ఒక ప్రకటనలో కోరారు. గోదావరిఖని కి సింగ రేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆద్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం ఒంటిగంట వరకు మెడికల్ క్యాంపు నిర్వహించ బడుతుందని, దీనికి తమ ఆధార్ కార్డు తప్పకుండా తీసుకురావాలని కోరారు. ఇందులో వివిధ రకాల ఆరుగురు డాక్టర్లు ఆర్తో, గైన కాలజిస్ట్, జనరల్ సర్జన్ తో పాటు పలవురు వైద్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపును చుట్టు ప్రక్కల గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## సొసైటీ గోదాముల, ఎరువుల అకస్మిక తనిఖీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని ఏఖీన్‌పూర్, పైడిమడుగు, వెంకటాపూర్, చిన్నమెట్‌పల్లి గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాములను జిల్లా



వ్యవసాయ అధికారి బి.వాణి అకస్మిక తనిఖీ చేశారు. సొసైటీ గోదాములను ఎరువులను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎరువులను పంపిణి చేయాలని సూచించారు. యూరియా కాంప్లెక్స్ ఎరువులను నిల్వ ఉన్న అమ్మకాలను ఈపాస్ యంత్రంలో వివరాలను నమోదు చేసి వెంటనే అన్‌లైన్‌లో అమ్మకాల వివరాలను పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ రాఘవేంద్ర, పీఎసీఎస్ చైర్మెన్లు సింగిరెడ్డి నర్సా రెడ్డి, నీలగిరి జగన్‌మోహన్‌రావు, గడ్డం అదిరెడ్డి, బండి భూమయ్య, సీఈఓలు పాల్గొన్నారు.

## తాతమ్మకు బోనాలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని సంగెం గ్రామంలో కుమ్మరి సంఘం అధ్వర్యంలో తాతమ్మకు బోనాలు సమర్పించారు. సంఘ మహిళలు బోనాలను ఎత్తుకొని వీధుల గుండా ఊరేగింస్తూ తాతమ్మ అలయనికి చేరుకోని నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## ఈనెల 12న తెలంగాణ బోనాల పండుగ

**జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :**

మేదిని లలిత కళాక్షేత్రం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 12న బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్‌కుమార్ నాట్యరత్న మేదిని భుజంగరావు తెలిపారు. బుధవారం విద్యానగర్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బోనాల పండుగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే విధంగా బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మేదిని లలిత కళాక్షేత్రం ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ఎంతో మంది చిన్నారులకు నృత్య శిక్షణ ఇవ్వడంతో పాటు తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రతి సంవత్సరం బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ నాట్యాచార్యులు, కళాకారులు, చిన్నారులచే వివిధ నృత్య కళారూపకాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ధర్మపురి రోడ్డులోని బిఎల్ఎన్ గార్డెన్‌లో ఈనెల 12న ఉదయం 9 గంటల నుండి రాత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. బోనాల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీతారామ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఇనగంటి అశోక్‌రావు, శివనార్తి చిరంజీవి, అయిల్నేని వెంకట్రావు, కమిటీ సభ్యులు మేదిని లలిత కళాక్షేత్రం సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**-- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, (ప్రభాత వార్త):**

ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని



నాయిని చెరువు దగ్గర జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మున్సిపాలిటీకి కేటాయించిన నూతన వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళ పల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. మానవాళి మనుగడకు చెట్లు ఎంతో దోహదపడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు పాల్గొన్నారు.

## పశువులకు వైరస్‌లు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**గొల్లపల్లి,(ప్రభాతవార్త) :**

పశువులకు వైరస్‌లు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డా. కొమ్మెర మనీషా అన్నారు. గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 94 ఆవులు ఎద్దులకు ఉచితంగా ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని పశువైద్య అధికారిణి డాక్టర్ మనీషా తెలిపారు. లంపి స్కిన్ డిసీజ్ అనేది నీత్లింగ్ వైరస్ అని పిలువబడే పాక్స్ విరిడే కుటుంబానికి చెందిన వైరస్ వల్ల పశువులలో వచ్చే అంటు వ్యాధి, వ్యాధి లక్షణాలు వైరస్ సోకిన దాదాపు ఒక వారం తర్వాత జ్వరం వస్తుంది. ఈ ప్రారంభం జ్వరం 106 ఎఫ్ కంటే ఎక్కువ ఉంటుందని వ్యాధి సోకిన పశువు చర్మంపైన కణువులు ఏర్పడి, వాపులు నొప్పులతో పశువు నడవలేకుండా, బలహీనంగా అవడం, పాల ఉత్పత్తి తగ్గడం, వంధ్యత్వం, గర్భస్రావం కొన్నిసార్లు మరణానికి దారితీస్తుందని ఈ వైరస్ దోమలు రక్తాన్ని పీల్చే కీటకాఊ వ్యాధిని వ్యాప్తి చేయడానికి యాంత్రిక వాహకాలుగా పనిచేస్తాయని ఈ వ్యాధి సోకిన పశువుకు వ్యాధి లక్షణాలను బట్టి వైద్యం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కావున పశుపోషకులు 4 నెలలు పైబడిన ప్రతి పశువుకు వ్యాధి లక్షణాలని బట్టి వైద్యం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సంధ్య, సబర్దినేట్ అజీజ్ పశుపోషకులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళ శక్తి మీసేవా కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్‌రావు

**జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :**

జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాల సభ్యుల ద్వారా ఏర్పాటు చేయబోతున్న ఇందిరా మహిళ శక్తి మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లోని ధర్మారం, మోతె, హస్నాబాద్ గ్రామంలో ఆయా గ్రామ పంచాయతీ భవనాలను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్‌రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాల సభ్యుల ద్వారా పలు మహిళ శక్తి కార్యక్రమాలను అమలు చేస్తూ వారిని ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పాటును అందించడం జరుగు తుందని అందులో భాగంగా మహిళల ద్వారా మీ సేవా కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందని అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్టి కేంద్రాలను గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయడం జరుగుతుందని జగిత్యాల రూరల్ మండలంలో ధర్మారం, అర్బన్ మండలాల్లో మోతె, హస్నాబాద్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలను పరిశీలించడం జరుగుతుందని, జిల్లాలో 22 మహిళా సంఘాల సభ్యుల ద్వారా మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయా మండలాల్లో సంబంధిత అధికారులు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. అలాగే మొక్కలు నాటారు. జాబితాపూర్ గ్రామంలో మహిళా సంఘ సభ్యురాలు నిర్వహిస్తున్న హోం ఫుడ్ యూనిట్‌ని సందర్శించి వివిధ ఆహార ఉత్పత్తుల తయారీని పరిశీలించడం జరిగింది. వారితో రూరల్ మండలం ఎంపిడివో రమాదేవి , ఎపియం వి. గంగాధర్, ఏపివో గంగలక్ష్మణ్, దయాకర్ , జీపి కార్యదర్శులు ప్రమోద్, కృష్ణచైతన్య, రంజిత్, సిసిలు విద్యాసాగర్, మరియు, వివోఏలు మాధవి, రజిత, మమత, జయలక్ష్మి, వివో అధ్యక్షురాళ్లు విజయ, లత, లక్ష్మి హేమలత, పలువురు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవన్‌లో సౌందర్య లహరి దేవి వైభవం

**జగిత్యాల అర్బన్,(ప్రభాతవార్త) :**

జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీతా భవన్‌లో ప్రముఖ పౌరాణిక వేద పండితులు సభాపతి, పురాణ బ్రహ్మ బిరుదాంకితులు, బ్రహ్మశ్రీ తిగుళ్ల విషుశర్మచే ఎంతో అట్టహాసంగా జరుగుతున్న సౌంధర్య లహరి దేవి వైభవం ప్రవచనంలు విమశర్మ తన దైన శైలిలో సామాన్యులకు కూడా



అర్థమయ్యేలా వివరించి చెబుతుంటే శ్రోతలు తన్మయత్వంతో వింటున్నారు. అమ్మవారి సౌందర్యం గురించి చెబుతుంటే అది మాటల కందని వర్ణన అంటే అతిశయోక్తి కాదు. ఈరోజు 9 మంది బ్రాహ్మణ ముత్తైదువులకు మొన్నైల వాయినం ఇచ్చి పాదపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంప రజిని, నార్ల రజని, పాత రాధ, రామచంద్రం, మాతలు, భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.

## మానస స్కూల్లో ఫ్రెషర్స్‌డే హంగామా

**జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :**

జగిత్యాల జిల్లా కేంద్రంలో గల మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆరంభ్-2024 పేరుతో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రజిత రావు మాట్లాడుతూ 2024-25 నూతన విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో నర్సరీ నుండి 2వ తరగతి వరకు అడ్మిషన్ పొందిన నూతన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారని ఆరంభ్ 2024 కార్యక్రమంలో కొత్తగా చేరిన విద్యార్థులు పలు సాంస్కృతిక, నృత్య, నాట్య ప్రదర్శనలచే వారి వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలపై గల అపారమైన నమ్మకంతో పాఠశాలలో చేర్పించిన నూతన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గ్రూప్-I మెయిన్స్‌కు ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :**

గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన ఔత్సాహికులు నేటి నుంచి తమ దరఖాస్తులను వెబ్‌సైట్ లో ఈనెల 19వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 75 రోజుల పాటు నిర్వహించే శిక్షణ ఈ నెల 22న మొదలవుతుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉండాలి. ఎంపికైన వారికి శిక్షణ కాలంలో నెలకు రూ.5 వేలు ఉపకార వేతన అందజేస్తారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాద్ సైదాబాద్‌లోని టిజి బిసి స్టడీ సర్కిల్ ఖమ్మంలోని టిజిబిసి స్టడీసర్కిల్ లలో అందజేస్తారు. మరింత సమాచారం కోసం 04024071178 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**ఇల్లంతకుంట, (ప్రభాతవార్త).**
ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం గ్రామనాయకులు, ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన వెంకటేశ్వర రావు, రవీంద్ర నాయక్, కనకయ్య, బ్రహ్మం, సునీత, సమత, వీరస్వామి, యాదగిరి, పుష్పలతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిన తిరుపతి, పెద్దలింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ గుడిసెల జితేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, మాజీ పాఠశాల చైర్మన్ ఎలవేని రమేష్లు శాలువాతో సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతతో ప్రవర్తించాలని పేర్కొన్నారు. బదిలీ అనేది ప్రభుత్వ ఉద్యోగికి తప్పనిసరి అని తెలిపారు. అంతేగాకుండా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, గ్రామ మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ను, మాజీ ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డిని, పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ ఎలవేని రమేష్లను సైతం శాలువాతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 75 సంవత్సరాలు ఉన్న అంగన్‌వాడీ ఆయాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఇల్లంతకుంట, (ప్రభాతవార్త).**
ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ వన్‌తో తోడేటి లచ్చవ్వ (75) సంవత్సరాలు ఉందని, ఆమెను విధుల నుంచి తొలగించాలని గ్రామస్తుడు తోడేటి రవి బుధవారం రోజున కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. వయో భారం పైబడ్డ లచ్చవ్వ పిల్లల పట్ల, గర్భిణీ స్త్రీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చిన సామగ్రిని కూడా అక్రమంగా తరలిస్తుందని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై ఇల్లంతకుంట అంగన్‌వాడి సెక్టార్‌సూపర్ వైజర్ చంద్రకళను వివరణ కోరగా, జిల్లా అధికారులు ఇటీవల 65 సంవత్సరాలు దాటిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పదవీ విరమణ పొందుతున్న లిస్ట్ ప్రకటించారని, అందులో లచ్చవ్వ పేరు లేదని పేర్కొన్నారు. ఆమె పుట్టిన తేదీ, ధ్రువీకరణ కోసం ఏ ధ్రువీకరణ పత్రం సమర్పించిందో పరిశీలిస్తామని సూపర్ వైజర్ చంద్రకళ పేర్కొన్నారు.

# కేకే మహేందర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**ఎల్లారెడ్డిపేట, (ప్రభాతవార్త).**
సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో బుధవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొండాపూర్ శ్రీనివాస్ రెడ్డిలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జన్మదినం సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి ఫోటోలతో కూడిన ఫోటో ఫ్రేమ్‌ను వారు కేకేకు అందజేశారు.

# ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

**పెద్దపల్లి, (ప్రభాతవార్త).**
ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పెద్దపల్లి పరిధిలో వివిధ కేసులల పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జులై 12న ఉదయం 11గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ శిరీష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనాలనుకునే వారు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన అప్ సెట్ ధరలో 50శాతం దరావత్తు డిపాజిట్ చేసి, వేలంలో పాల్గొనచ్చని, డిపాజిట్ వాహనం వేలంలో రానివారికి తిరిగి ఇవ్వబడుతుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

# సెప్టిక్ ట్యాంక్ సంప్‌లో పడి ప్రమాదానికి గురైన బాలుని కుటుంబానికి న్యాయం చేయాలి

**పెద్దపల్లి, (ప్రభాతవార్త).**
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని సెప్టిక్ ట్యాంక్ సంపులో పడి ప్రమాదానికి గురైన బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలన



విల్సన్ అనే 8 సంవత్సరాల బాలుడిని కోల్పోవడం జరిగిందని, బాలున్ని కోల్పోవడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం, శానిటేషన్ సిబ్బంది రాకపోవడం వల్ల ఇలాంటి సంఘటన చోటు చేసుకుందని అన్నారు. వెంటనే మరణించిన బాలుని కుటుంబానికి కనీసం 10లక్షల రూపాయల సహాయం చేస్తూ, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి సామాజిక వర్గం నాయకులు బొంకూరి సన్నీ, బిఆర్ఎస్ కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి, ఈరవేన శ్రీను, చిన్న కాల్వల ఎంపిటిసి గుర్రం సంపత్ గౌడ్, సుల్తానాబాద్ టౌన్ ప్రెసిడెంట్ వహీద్, జాగృతి నాయకుడు బొల్లం భూమేష్, మనోజ్ పటేల్, బిఆర్ఎస్ నాయకులున్నారు.

# గోదావరిఖని కోర్టులో నూతనంగా ఎజిపిల నియామకం

**గోదావరిఖని, (ప్రభాతవార్త).**
గోదావరిఖని అడిషనల్ జిల్లా కోర్టు అడిషనల్ జిపిగా జాగిరి రాజయ్య, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎజిపిగా నడిపల్లి కిషన్ రావు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి ఎజిపిగా చిలకల పద్మలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ నియామకం పట్ల గోదావరిఖని బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. తమ నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.





# గోదావరిఖనిగా నామకరణం చేసిన మహనీయుడు గీట్ల

## - మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

**గోదావరిఖని, (ప్రభాతవార్త).**
పారిశ్రామిక ప్రాంతానికి గోదావరిఖనిగా నామకరణం చేసిన మహనీయుడు గీట్ల జనార్ధన్ రెడ్డి అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి అన్నారు. గీట్ల జనార్ధన్ రెడ్డి 86వ జయంతి సందర్భంగా గాంధీనగర్‌లో ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖని ప్రాంతానికి గీట్ల జనార్ధన్ రెడ్డి ఎంతో సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లైశెట్టి రాజయ్య, అచ్చే వేణు, నూతి తిరుపతి, సింహాచలం రత్నాకర్, అడప శ్రీనివాస్, తోకల రమేష్, నూనె శరత్ కుమార్, మెతుకు దేవరాజ్, యాసర్ల తిమోతి, జి.సత్యనారాయణ, అల్లం అయిలయ్య, కనకయ్య, గఫార్, వెంకటేష్ తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# గణవేని మల్లేష్ యాదవ్‌ని ఘనంగా సన్మానించిన ఇటిక్యాల బీఆర్ఎస్ నాయకులు

**మల్లాపూర్, (ప్రభాతవార్త):**
మహానంది జాతీయ అవార్డు పొందిన గణవేని మల్లేష్ యాదవ్‌ని



రాయికల్ మండలంలోని ఇటిక్యాల బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. యూత్ డెవలప్‌మెంట్, సామాజిక సేవా రంగంలో అవార్డు పొందడం అభినందనీయమని జిల్లాలోనే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెల్మల ప్రతాప్‌రెడ్డి, నాయిని శ్రీనివాస్‌గౌడ్, కొల్లూరి వేణు, మరిపెల్లి నారాయణ గౌడ్, పోతవేని రాజేందర్ గౌడ్ రొట్టె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లిలో ఘనంగా జాతీయ మత్స్యకారుల దినోత్సవం

**మల్లాపూర్, (ప్రభాతవార్త):**
మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో బుధవారం జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగపుత్ర సంఘం



ఆధ్వర్యంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక చెరువు వద్ద చేపలు పట్టే పనిముట్లతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు రొద్ద రాజు, గంగారాం, గంగరాజం, గంగాధర్, లక్ష్మీనారాయణ, దర్మేంధర్, రిశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం గ్రామ కురుమ కుల పెద్దగా అమ్ము రవి

**ముత్తారం, (ప్రభాతవార్త).**
ముత్తారం గ్రామ కురుమ కుల పెద్ద మనిషిగా అమ్ము రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ముత్తారం మండల కేంద్రంలో కురుమ కులస్తులందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని, అమ్ము రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అమ్ము రవి మాట్లాడుతూ కురుమ కులస్తుల సమస్యలపై తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్ము వినోద్ కుమార్ (ఒడెలు), అమ్ము వెంకటస్వామి, ప్రభాకర్, బక్క శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు ఆకస్మికంగా సందర్శించచారు. ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారులు డాక్టర్ శరణ్య రాజ్‌ని ఆసుపత్రికి సంబంధించి పలు విషయాలు ప్రశ్నించారు. ఆరోగ్య కేంద్రంలోని ఎంసిహెచ్ కిట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు వారి ఓపి వివరాలు ప్రశ్నించారు. అదేవిధంగా గర్భిణుల రిజిస్టర్, వ్యాధి నివారణ టీకాల రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆసుపత్రిలో రెగ్యూలర్‌గా వచ్చే వివిధ మందులు రావడం లేదని డాక్టర్ శరణ్య రాజ్ జిల్లా వైద్యాధికారికి తెలుపగా, వాటి వివరాలు రాసి ఇవ్వాలని, వాటినిపై అధికారులకు పంపిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న మందుల వివరాలు, ఫార్మాసిస్ట్‌ను అడిగి జిల్లా వైద్యాధికారి తెలుసుకున్నారు. దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలగకుండా గ్రామాల్లో వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి, వారి ఆరోగ్య వివరాలు ఎప్పటికప్పుడు మండల వైద్యాధికారికి తెలియజేయాలని ఆశా వర్కర్లకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రితో సహా అంతగిరి ఆయుష్ ఆరోగ్య మందిర్, పెద్ద లింగాపూర్ ఆయుష్ ఆరోగ్య మందిర్లను జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా సందర్శించి, అక్కడ ఉన్న వైద్య సదుపాయాలన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శరణ్య రాజ్, హోమియో డాక్టర్ శరణ్య, హెచ్ఇఓ వెంకట రమణ, ప్రసాద్, సూపర్ వైజర్ బి.జవహార్, ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, ఫార్మాసిస్ట్ జగదీశ్వరీ, ఎఎన్ఎం దేవకి, స్వరూప, ఆశా వర్కర్లు లత, సబిత తదితరులున్నారు.



## త్యాగాల పుటలతో నిండిన ఉద్యమ చరిత్ర కేకేది

### - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
త్యాగాల పుటలతో నిండిన ఉద్యమ చరిత్ర కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిదని, మొండి కత్తితో యుద్ధం నడిపించగల నాయకుడని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు కొనియాడారు. కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి గుండం నర్సయ్య, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, వుచ్చిడి బాల్ రెడ్డి, వెలుముల రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, ఎస్సీ సెల్ తలారీ నరసయ్య, బిసి నాయకులు ఆగుల్ల రాజేశం, శీల ప్రశాంత్, దీటి నరసింహులు, ముచ్చర్ల శ్రీనివాస్, బొందుగుల దేవి రెడ్డి, మాజీ కో ఆప్షన్ మహ్మద్ షాదుల్, యూత్ అధ్యక్షుడు యారేటి కరుణాకర్, జగ్గ నరేష్, తాళ్ల విజయ్, కొప్పు రమేష్, గుడి చైర్మన్ ఎలుసాని దేవయ్య, బల్సని శ్రీనివాస్, మామిండ్ల ఆంజనేయులు, కొండాపూర్ గంత రాజు, చిప్పలపల్లి రాజలింగం, వెంకటరావుపల్లె రాజిరెడ్డి, గూడెం రమేష్, మద్దికుంట కొండయ్య, పోతారం నవీన్, సోషల్ మీడియా వంశీ, వడ్లకొండ భరత్, నవీన్, నయీమ్, సద్ది మధు, మచ్చ కొండయ్య, నల్ల బుచ్చయ్య, వేణు తదితరులున్నారు.



## నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోండి

### - కలెక్టర్‌కు బిజెపి నాయకుల వినతి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
తంగళ్ళపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రాథమిక ఉన్నత, ప్రాథమిక పాఠశాల స్కూల్ భవన నిర్మాణ పనులు మెగా కంపెనీ తొందరగా నిర్మాణం పూర్తి చేసే విధంగా చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు తంగళ్ళపల్లి బిజెపి నాయకులు నలుగొండ శ్రీనివాస్, గజబింకర్ సంతోష్‌లు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. మొత్తం ఈ పాఠశాలల్లో 400మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఉన్న భవనాన్ని కూల్చివేసి, నూతన భవనం ఏర్పాటు చేస్తున్న కారణంగా ఆరు బయట విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఉందని, అంతేగాకుండా మధ్యాహ్న భోజనం చేసేందుకు కనీసం రూంలు లేవని, అంతేగాకుండా మరుగుదొడ్లు, టాయిలెట్స్ లేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, నీటి వసతి లేకపోవడంతో నానా ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని, మెగా కంపెనీ వారిచే స్కూల్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని ఈ వినతి ద్వారా కలెక్టర్‌ను వారు కోరారు.



## స్క్రాప్ షాప్ యాజమానులు దొంగసొత్తు కొనవద్దు

### - సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
స్క్రాప్ షాప్ యాజమానులు దొంగసొత్తు కొనవద్దు, అలా కొంటే నేరం చేసి వారవుతారని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి అన్నారు. బుధవారం తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని పాత ఇనుప సామాన్లు కొనే షాప్ యాజమానులు, ఊరూర తిరిగి కొనే వర్తకులకు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాత ఇనుప సామాను వర్తకులను ఉద్దేశించే సిఐ మొగిలి మాట్లాడారు. దొంగ సొత్తును అమ్మడానికి వచ్చిన వారి వివరాలు పోలీసులకు చేరవేయాలని, షాపులో కొనే ప్రతి వస్తువుకు రిజిస్టర్ మెయింటెన్ చేయాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నట్లయితే చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.








## పెద్ద లింగాపూర్ తాజా మాజీ ఎంపిటిసికి సన్మానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**
ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపురం గ్రామ తాజా మాజీ ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డిని బుధవారం గ్రామ తాజా మాజీ గ్రామ పంచాయతీ అవార్డు మెంబర్లు శాలువాతో సన్మానించి, సత్కరించారు. గ్రామంలో ఎంపిటిసి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మున్ముందు మరెన్నో పదవులు చేపట్టాలని వార్డు మెంబర్లు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీనివాస్, సంపత్, సురేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు బండారి రవి, నవీన్ రెడ్డి, మానకొండూర్ నియోజక వర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**
పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీచౌక్‌లో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గడ్డం నర్సయ్య, యేల్ల లక్ష్మినారయణ, ఎస్సి సెల్ జిల్లా అకూనురి బాలరాజు, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాన్య ప్రసాద్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, వైద్య శివప్రసాద్, కల్లూరి చందన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేక్‌ను కలిసి బర్త్‌డే విషెస్ తెలిపిన కాంగ్రెస్ నేతలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని కాంగ్రెస్ నాయకులు కనిమేని చక్రధర్ రెడ్డి, జూపల్లి రాజేశ్వర రావు, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మందాటి తిరుపతి యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. బర్త్‌డే విషెస్ తెలిపిన నాయకులకు కేకే కృతజ్ఞతలు తెలిపారు.





# రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి

**- సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.

రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో రూ.కోటి 50లక్షల నిధులతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బక్‌ను కెడిసిసి చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార పరపతి సంఘాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో అన్ని రంగాల్లో ముందుండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ప్యాక్స్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను అందుబాటులోకి తెచ్చి, రైతులకు సేవలు అందించడం శుభ పరిణామం అన్నారు. అన్నదాలతోపాటు అన్ని వర్గాల అభివృద్ధికి పాటు పడుతుందని అన్నారు. మండల రైతులకు అందు బాటులో నూతన గోదాముల నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించామని, ధాన్యం కొనుగోలు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తామని అన్నారు. నూతన వరి వంగడాల సేకరణకు నిపుణులతో అధ్యయం చేశామని అన్నారు. ఎరువులను అందుబాటులో ఉంచి రైతులను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ముందుకు చూపుతో పని చేస్తుందని అన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి అహర్నిషలు కృషి చేసిన కొండూరి రవీందర్ రావును అభినందించారు. కెడిసిసి చైర్మన్ కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సహకార సంఘం ఆధ్వర్యంలో 42వ పెట్రోల్ పంపును ప్రారంభించుకోవడం అభినందనీయమని అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎత్తివేయడంతో మూతపడ్డాయని అన్నారు. కోర్టును ఆశ్రయించి, పునఃప్రారంభించామని పేర్కొన్నారు. సహకార సంఘాలు రైతులకే కాకుండా అన్ని వర్గాలకు చేరువయ్యేలా చట్టాలను రూపొందించి, వ్యాపార రంగంలో అడుగు పెట్టేలా కేంద్ర మంత్రి అమిత్ షా చర్యలు తీసుకున్నారని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సహకారంతో ధాన్యం కొనుగోళ్లను చేపట్టామని అన్నారు. సహకార సంఘాల ద్వారా శుద్ధ జల కేంద్రం, వాటర్ బాటిల్ల తయారీ తదితర 200 సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. పెట్రోల్ బంక్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కొండూరు రవీందర్ రావులను పాలక వర్గ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, వైస్ చైర్మన్ పుల్కం మోహన్, డైరెక్టర్లు చింతపంటి రామస్వామి, అంచ శ్రీహరి రెడ్డి, పుల్కం లచ్చయ్య, రమేష్, శ్రీనివాస్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, అంచరాంరెడ్డి, ఏనుగు తిరుపతి రెడ్డి, బానాల రవీందర్ రెడ్డి, సిఈవోలు ఏగ మామిడి రంగారెడ్డి, శ్రీ వర్ధన్, రైతులు తదితరులున్నారు.



# మహిళను కులం పేరుతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడి**

వేములవాడ, ప్రభాతవార్త.

మహిళ ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకొని, డబ్బులు ఇవ్వకుండా, రిజిస్ట్రేషన్ చేయకుండా కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డ వేములవాడ పట్టణానికి చెందిన వేణు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. వేములవాడ పట్టణం అనుపురంకు చెందిన బొమ్మెళ లక్ష్మి అనే మహిళకు తిప్పాపూర్ శివారులో ఉన్న ప్లాట్ అమ్మి తన కూతురి పెళ్లి చేయాలనుకోగా, వేములవాడ పట్టణానికి చెందిన వేణు అనే వ్యక్తి లక్ష్మితో ప్లాట్ తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తే నీ కూతురి పెళ్లి కోసం ఆరు లక్షల ఇస్తానని మరల ఆరులక్షల నాకు ఇస్తేనే ప్లాట్ నీకు రిజిస్ట్రేషన్ చేస్తా అని నమ్మించి, రిజిస్ట్రేషన్ చేసుకొని, ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా ఎల్లారెడ్డిపేటకు చెందిన వ్యక్తికి అమ్మాడని తెలుసుకొని లక్ష్మి వేణును ప్రశ్నించగా, వేణు లక్ష్మిని కులం పేరుతో తిడుతూ చంపుతానని బెదిరించాడని, 2022 సంవత్సరంలో వేములవాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని, మరలా ఒడ్యాల వేణు పెద్ద మనుషుల సమక్షంలో ఆ ప్లాట్ లక్ష్మికి రిజస్ట్రేషన్ చేయడానికి రూ.8.50లక్షల రూపాయలతో ఒప్పందం చేసుకొని ఒక లక్ష రూపాయలు తీసుకొని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదిరించగా, లక్ష్మి ఫిర్యాదుతో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయగా, వేములవాడ ఎఎస్పీ విచారణ చేపట్టి నేరం రుజువు కావడంతో వేణును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వేణుపై గతంలో పలు కేసులున్నాయని, మరల ఇలాంటి నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వేములవాడకు చెందిన వేణు కరీంనగర్, వేములవాడ పరిసర ప్రాంతాల్లో భూతగాదాల్లో తలదూర్చి ఇబ్బందులకు గురి చేస్తున్న ఆరోపణలున్న నేపథ్యంలో వేణుకు సంబంధించిన బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



# చెత్తకుప్పకు చేరిన చెత్త సేకరణ వాహనాలు

**-- లక్షల విలువ గల ప్రజాధనం చెత్తపాలు**

**-- చోద్యం చూస్తున్న అధికారులు**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలోని చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాలు తప్పుపడుతున్నాయి. గత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా వేములవాడ మున్సిపల్ కు చెత్త సేకరణ వాహనాలను కేటాయించింది. అధికారుల నిర్లక్ష్యం వలన కేటాయించిన వాహనాల నిర్వహణ సరిగా లేక మున్సిపల్ లో చెత్త సేకరణ వాహనాలు ములన పడుతున్నాయి. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే పలు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మార్గదర్శకాల ప్రకారం తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించేందుకు ఆటోలను అందజేసి మున్సిపల్‌కు నిధులు కూడా కేటాయించింది. ఆ ఆటోలో రెండు, మూడు రకాలుగా క్యారేజీ ఏర్పాటు చేసి తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించాల్సి ఉంటుంది పారిశుద్ధ్య సిబ్బంది. మొదట్లో అలాగే సేకరించిన సిబ్బంది ఇప్పుడు మాత్రం ఇష్టానుసారంగా చెత్తను సేకరిస్తున్నారు. అది కూడా రెండు,మూడు రోజులలో ఒకసారి మాత్రమే వచ్చి చెత్త సేకరిస్తారు. మిగతా రోజుల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసనకు కారణం అవుతున్నాయి. వీధుల్లో చెత్త, ఇళ్ళ మధ్యన ఇలా చెత్త వాహనాలు లేక దుర్గంధం వేదజల్లుతుంది. గత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా వేములవాడ మున్సిపల్ కు చెత్త సేకరణ వాహనాలను కేటాయించింది. అధికారుల నిర్లక్ష్యం వలన కేటాయించిన వాహనాల నిర్వహణ సరిగా లేక మున్సిపల్ లో చెత్త సేకరణ వాహనాలు ములన పడుతున్నాయి. వేములవాడ పట్టణం, విలీన గ్రామాలు కలుపుకోని దాదాపు 28 వార్డులకు 25 ఆటోలను కూడా కొనుగోలు చేసింది. అయితే కొద్ది రోజులకే ఆ ఆటోలు మూలకు చేరుకోగా ఆ ఆటోలు స్క్రాప్ గా మారుతూ చెత్త కుప్పల్లోనే చేరుకుంటున్నాయి. పట్టణ పుర వీధుల్లో ప్రతిరోజు చెత్త సేకరించేందుకు సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు. మొదట్లో భాగానే ఉన్న ఆ ఆటోలలో సగంకు పైగా ఆటోలు ఇప్పుడు తిరగడం లేదు. నిర్వహణ లేక కొన్ని ఆటోలు మూలన పడగా మిగిలిన కొన్ని ఆటోలలో మాత్రమే చెత్త సేకరణ జరుగుతుంది. దీంతో వార్డుల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా సాగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చెత్త సేకరణ ఆటోలు నిర్వహణ సరిగ్గా లేక మూలన పడ్డాయి. అయితే అలా పేరుకుపోయిన ఆటోలలో టైర్లు, బ్యాటరీలు, ఇతర విడిభాగాలు కూడా మాయం అవుతున్నాయి అనే విమర్శలు వస్తున్నాయి. లక్షల విలువ గల స్విపింగ్ మిషన్ మూలన పడ్డది ఇలా దుర్వినియోగంలో లక్షల విలువ గల ప్రజాధనం తుప్పు పట్టడానికి కారణం ఎవరు...? వేములవాడ పట్టణంలో పూర్తి స్థాయిలో సానిటరీ ఇన్స్పెక్టర్ లేకపోవడమా..? దీనికి కారణం, లేక ప్రస్తుత ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ లోపమా... దీనిపై ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోని తుప్పు పడుతున్న మూలకు పడ్డ చెత్త వాహనాలను వినియోగంలోకి తేవాలని వేములవాడ విలీన గ్రామాలు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.





# పర్యావరణ హితానికై మొక్కలు విరివిగా నాటాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

పర్యావరణ హితానికై మొక్కలు విరివిగా నాటాలని, అంతేగాకుండా వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని బాల్ నగర్‌లో వేములవాడ పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో కాలుష్య కారకాలు పెరిగి పర్యావరణం దెబ్బ తింటుందని, దీన్ని అధిగమించాలంటే కేవలం చెట్లతోనే సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణను తీసుకొని, మొక్కలు విరివిగా నాటి, అవి చెట్లుగా ఎదిగేంత వరకు సంరక్షించాలని, బావి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని అన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

- బాల కార్మికులను గుర్తించండి - కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,ప్రభాతవార్త:** ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు, కార్మిక శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులతో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటి నుంచి తప్పిపోయిన, పారిపోయిన, బిక్షాటన చేసే 14 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తర్వాత వారికి విద్యాబుద్ధులు నేర్పించేందుకు పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అలాగే షాపింగ్ మాల్లు, వివిధ దుకాణాలు, అపార్ట్మెంట్లు, వివిధ ప్రాంతాల్లో పని చేసే బాల కార్మికులను గుర్తించాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే కేసులు బుక్ చేయాలని సూచించారు. బాల కార్మికులకు సంబంధించిన సమాచారం తెలిస్తే అధికారులు వెంటనే వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఐసిడిఎస్, పోలీసు, కార్మిక శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన వివరాలు అందించేందుకుగాను ఒక ఫోన్ నెంబర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ ఫోన్ నెంబర్‌పై జిల్లాలో అన్ని పట్టణాలు, గ్రామాలు, వాడవాడనా విస్తృతంగా ప్రచారం కల్పించాలని సూచించారు. చిన్నారులు పనిలో కాదు బడిలో ఉండాలని గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారిని ఉన్నతవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇప్పటివరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఎంతమంది చిన్నారులను గుర్తించారు.. వారి సంరక్షణ.. తీసుకున్న చర్యలు.. కేసులు నమోదు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శామ్యూల్, బీసీడీవో అనిల్ ప్రకాష్, డిసిపిఓ శాంత, డిఐఓ సాజిదా హత హరి, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, సీడబ్ల్యూసీ మెంబర్ కళింగ శేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పారమిత ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి కాడెట్ల ఎంపిక

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల శారీరక సామర్థ్య పరీక్షల ఆధారంగా ఎన్‌సిసి కాడెట్లను ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చేవాడు రైతు అయితే శత్రువుల దాడి నుండి రక్షించే వాడు సైనికుడు, పారమిత పాఠశాలలోని విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చెందించాలనే ఆలోచనతో ఎన్‌సిసి శిక్షణ శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు శారీరక సామర్థ్యాలు నిర్వహించి వాటి ఆధారంగా ఎన్‌సీసీ కాడెట్లను ఎంపిక చేస్తారు. ఈ క్రమంలో 8వ తరగతి చదువుతున్న 52 మంది విద్యార్థులను 9వ తెలంగాణ బెటాలియన్ సుబేదార్ జె.సూర్య ప్రసాద్, హవల్దార్ దినకర్ వారి ఆధ్వర్యంలో ఎన్‌సీసీ కాడెట్లుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కాడెట్లను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, రమణ, యువిఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, 9వ తెలంగాణ బెటాలియన్ సుబేదార్ జె.సూర్యప్రసాద్, హవల్దార్ దినకర్, ఎన్‌సిసి ఆఫీసర్ ప్రశాంత్, మాజీ సర్వీస్ మెన్ రమేష్, సమన్వయ కర్త శ్రీనాథ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ పటిష్ట చర్యలు

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కార్యాలయంలో రోడ్డు ప్రమాదాలపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పి అఖిల్ మహాజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డ ప్రమాదాల నియంత్రణ పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్ల మీద వాహనాలు పార్కింగ్ చేయకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ప్రధాన కూడళ్లో,అప్రోచ్ రోడ్డుల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు,ఫూట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై వృ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తి స్థాయిలో తొలగించాలని పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని వ్యవసాయదారులకు కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్ల మీద నడుపరాదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రోడ్ల ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని అవసరమైన చోట డివైడర్లు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్ రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని సరుకు రవాణా వాహనాలు ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని,జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని అన్నారు.హెల్మెట్ ధరించకపోడం,త్రిబుల్ రైడింగ్ ,మద్యం తాగి వాహనం నడపడం,ట్రాఫిక్,రోడ్డు భద్రతలను పాటించాని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.కోదురుపాక జంక్షన్ వంటి పలు ప్రదేశాల్లో బ్లాక్ స్పాట్‌లకు గుర్తించి అక్కడ రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రవాణ అధికారి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ లావణ్య, వేములవాడ కమిషనర్ అన్వేష్, పిఆర్ఈఈ సూర్యప్రకాష్, ఆర్అండ్‌బి డిఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## దళిత బంధు డబ్బుల పై ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

- జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** రెండో విడత దళిత బంధు డబ్బులపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని జనతాదళ్ (సెక్యూలర్) పార్టీ జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, మొదటి విడతను లబ్ధిదారులందరికి అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. శాసనసభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా రెండో విడత పథకానికి సంబంధించిన డబ్బులు లబ్ధిదారుల పేరు మీదనే ఎంపికైనా బ్యాంకుల్లో ఉన్నాయని, ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి పాలన కొనసాగిస్తున్నప్పటికి నేటికి దళిత బంధు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న డబ్బులపై ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా కాలయాపన చేస్తూ దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నేటికి బ్యాంక్ లో ఉన్న రెండో విడత డబ్బులపై ఫ్రీజింగ్ ఎత్తివేయకపోవడంలో అంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు..? సిఎం రేవంత్ రెడ్డి దళిత బంధు డబ్బులపై ఫ్రీజింగ్ ఎత్తివేసే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లను, ఎస్‌సి కార్పొరేషన్ అధికారులను ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు.



# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌లో డ్రగ్స్ అవగాహన సదస్సు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ గురించి బుధవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపేందర్, ఆర్ఎస్‌సీసీ కరీంనగర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలకు చదువు చెప్పిస్తున్నారు అని అన్నారు. వారి భవిష్యత్తును, వారి తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. ఈరోజుల్లో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో కూడా డ్రగ్స్ చలామణి అవ్వడము శోచనీయం అని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ఉండాలని, వెళ్లేవారిని నియంత్రించవలములో తోడ్పాలని అన్నారు. అనంతరం డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ ఒక మహమ్మారి అని, దాని జోలికి వెళ్లకుండా ఉండడమే మంచిదన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి ర్యాంకులు సాధించి ఐఐటి, ఎన్ఐటిలలో సీట్లు సాధించి కూడా డ్రగ్స్ అనే మహమ్మారికి తలవంచి వారి యొక్క బంగారు భవిష్యత్తును విద్యార్థి దశలోనే సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వము డ్రగ్స్ నియంత్రణ కొరకై తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణమూర్తి, త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి, అల్ఫోర్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.రాజేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో వైభవంగా తులసి చెట్టు ప్రతిష్టా మహోత్సవం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల్లో విద్యార్థులలో ప్రకృతి పట్ల ఆరాధన భావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందించేలా ప్రతి ఇంటి ముంగిలిలో ఆరాధించే తులసి మొక్క ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ప్రతిష్టానంతరం విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయంలో తులసిని దేవతగా భావిస్తామన్నారు. మా పాఠశాల విద్యార్థుల్లో ఈ వేడుక ద్వారా ప్రకృతి చాలా శక్తివంతమైనదని, ప్రకృతిని మనం సురక్షితంగా సంరక్షించి భావితరాలకు అందించాలనే స్పృహ కలిగించుట కొరకు ఈ వేడుక తోడ్పడుతుందని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిని, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దారి ఇలా ఆస్పత్రికి వెళ్లేది ఏలా

## -పైప్‌లైన్ లీకయిన కానరాని చర్యలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

అధికారులు నాయకుల నిర్లక్ష్యం ఆస్పత్రికి వెళ్లే రోగులకు అవస్థలు తప్పడంలేదు. గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారి అధ్వాన్నంగా మారింది. నిత్యం ఆస్పత్రికి వెళ్లే రహదారి ఇలా ఉంటే వెళ్లేది ఏలాని ఆస్పత్రికి వెళ్లే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆస్పత్రికి వెళ్లే దారిలో బోరు ఉండి నిత్యం నీరు ప్రవహిస్తుండడం రహదారి బురదకూపంగా మారింది. అందుకు తోడు రహదారిలోని మంచినీటి పైప్‌లైన్ పగిలి నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న పట్టించుకున్న వారు కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక వర్షాలు భాగా కురిసిన పక్షంలో రహదారిలోని గుంతలలో నీరు నిలిచి నడువలేని పరిస్థితి నెలకొనివుంటుంది.



నెలల తరబడిగా ఇలాగే కొనసాగుతున్న ఆస్పత్రికి వచ్చే అధికారులు, నాయకులకు కళ్ల ఎదుట కనిపించిన తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప మరమ్మత్తు చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. ఇప్పటికైన అధికారులు, ప్రాంత నాయకులు ఆస్పత్రి రహదారి వెంట నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా కెకె జన్మదిన వేడుకలు

## రోగులకు పండ్లు పంపిణికాంగ్రెస్ నాయకుల రక్తధానం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. కెకె జన్మదినం పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి కెకెకు అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో నిర్వహించిన రక్తధాన శిభిరంలో కెకె జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు హమీద్‌లతో పాటు పలువురు రక్తధానం చేశారు. నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, పట్టణ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజుగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, మాజీ సర్పంచ్‌లు అక్కపల్లి బాలయ్య, భూమరాజం, నాయకులు మూల రాంచంద్రారెడ్డి, ఎర్ర నర్సయ్య, ఎడబోయిన ప్రభాకర్, గంగి స్వామి, పంతం సురేష్, ఒరుగంటి నర్సింలు, గౌరిశంకర్, గుడికాడి కుమార్, లచ్చయ్య, యాదుల్లా, దిశెట్టి రాజశేఖర్, గుడికాడి బాలయ్య, జంగం రాజు, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయిన గ్రానైట్ లారీ

## తప్పిన పెను ప్రమాదం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండలం గంగాధర నుండి బోయినిపల్లి మీదుగా కొదురుపాక ఎక్స్ రోడ్ హైవే పై నుంచి కరీంనగర్ వెళ్తున్న అనుమతి లేని గ్రానైట్ లారీలు అధికారులకు దొరకకుండా బోయినిపల్లి నుండి కొదురుపాక మీదుగా కరీంనగర్ వెళ్ళే క్రమంలో వెంకట్రావుపల్లి గ్రామం పక్కన మిడ్ మానేరు నుండి నర్సింగాపూర్ చెరువుకు వెళ్లే ఎడమ కాలువ ఉన్నందున ప్రధాన రహదారిపై బ్రిడ్జీ నిర్మాణం పనులు జరుగుచన్నవి. ఈ రోడ్డు పక్కకు మల్లించి మట్టి రోడ్డు నిర్మించారు. బోయినిపల్లి మీదుగా వచ్చిన గ్రానైట్ లారీ



అధిక బరువు కావడంతో మంగళవారం అర్ధరాత్రి పోసిన మట్టిలో టైర్లు కుంగిపోయి రోడ్డు పక్కనే బ్రిడ్జీ నిర్మాణం చేసే కూలీల కోసం రేకుల షెడ్డు బ్రిడ్జీ కాంట్రాక్టర్ రేకుల షెడ్డు నియమించారు. అర్ధరాత్రి అధిక బరువుతో ఉన్న లారీ రేకుల షెడ్డు పైకి ఇంజన్ వెళ్ళడం జరిగింది. గ్రానైట్ లోడుతో ఉన్న ట్రక్కు మాత్రం అర్ధరాత్రి నుండి ఉదయం వరకు రోడ్డుకు అడ్డంగా తిరగడంతో రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారింది. అదృష్టం వలన రేకుల షెడ్డు లోపల ఉన్న కూలీలకు ఎలాంటి హానీ జరగలేదు. బుధవారం ఉదయం కావడంతో స్కూల్ వ్యాన్, కాలేజీ వ్యాన్లు, ఆర్టీసీ బస్సులు, వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. గంగాధర నుండి వచ్చే గ్రానైట్ లారీలను బోయినిపల్లి మీదుగా రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు, పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# కొత్త రాష్ట్ర చైర్మన్లను సన్మానించిన తుమ్మేటి, దొంత, దేశిని

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లుగా బుధవారం బాధ్యతలు చేపట్టిన ఆయిల్ సీడ్ రాష్ట్ర కార్పోరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జంగ రాఘవరెడ్డిని, తెలంగాణ స్పోర్ట్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డిని బుధవారం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్ర మాజీ సమన్వయకర్త దొంత రమేష్, ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి మాజీ చైర్మన్ దేశిని కోటి, దొమ్మటి వెంకన్నలు నూతన చైర్మన్లకు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసారు. ఆయిల్ సీడ్ కార్పోరేషన్‌లో, తెలంగాణ



స్పోర్ట్స్‌లో హుజురాబాద్ నియోజకవర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అటు రైతులకు, ఇటు ఉత్సాహవంతులైన క్రీడాకారులకు అవకాశం కల్పించాలని సమ్మిరెడ్డి, దొంత రమేష్, కోటి, వెంకన్నలు కొత్త చైర్మన్‌లను విజ్ఞప్తి చేసారు.




# ఈ రహదారి నరకానికి మార్గం

## ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువాయే

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామం నుండి గుంపుల వెళ్ళే రహదారి గుంతల మయంగా మారి నరకానికి మార్గంగా తయారయింది. ఈ రోడ్డు పైన వెళ్ళే వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని నరకం అనుభవిస్తున్నారు. ఈ రహదారి పై వెళ్ళే వాహనాలు ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం జరిగాయి. మంగళవారం సాయంత్రం ఆటో ట్రాలీ రహదారిపై వెళ్తూ అదుపుతప్పి బోల్తా పడింది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని బాగు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్థులు వాపోతున్నారు

# బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకోని మెగా రక్తదానం శిబిరం

*కమలాపూర్, ప్రభాత వార్త:*



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 52వ జన్మదినాన్ని పురస్కరించుకోని భాం తీయ జనతా పార్టీ (బిజెపి) కమ లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో 2024 జూలై 11వ తేదిన ఉదయం 9 గంటలకు కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడును కావున బిజెపి నాయకులు, కార్యకర్తలు, మద్ధత ుదారులు, మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమలాపూర్ బిజెపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి తెలిపారు.

# మృతుడి కుటుంబానికి యుప్ టివి అధినేత ఆర్థిక సహాయం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రానికి చెందిన తాళ్ళపల్లి సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి వారి అనుచరులచే బుధవారం తాళ్ళపల్లి రాధమ్మకు రూ. 5వేల ను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్‌పిటిసి దసారపు ప్రభాకర్, సమ్మిడ్ల చిట్టి, తాళ్ళపల్లి కుమారస్వామి, ఎల్లయ్య, రాజయ్య, దాసరపు లోకేష్, వంశీకృష్ణ, అశోక్, తోట్ల రాకేష్, కోరే రాకేష్, బుర్ర సాగర్, పస్తాం కుమార్, సిరిగిరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలను ఆదుకోవడంలో రామగుండం లయన్స్ క్లబ్‌కు ఎవరు సాటి లేరు

**- డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్ రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

పేదలను ఆదుకోవడంలో రామగుండం లయన్స్ క్లబ్‌కు ఎవరు సాటి లేరని డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్ రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని లయన్స్ భవన్‌లో ఉచితంగా కృత్రిమ అవయవాల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్ రావు హాజరై అభాగ్యులు, బాధితులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, సెక్రటరీ వి.ఎల్లప్ప, ట్రెజరర్ పి.గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గ్రామాలు, వీధులే కాకుండా ఎక్కడైనా నిరుపేదలు ఉన్న వారిని ఏ విధంగా ఆదుకోవాలనే ఆలోచనతో రామగుండం లయన్స్ క్లబ్ ముందుకు పోవడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి, శరత్ బాబు, పోకల ఆంజనేయులు, డాక్టర్ వెంకటేశ్వర్లు, మనోజ్ కుమార్ అగర్వాల్, బేణిగోపాల్ త్రివేది, లయన్ మహిళలు బంక కళావతి, కజంపురం జయప్రద, మనీషా అగర్వాల్, ఉమారాణి తదితరులున్నారు.



# ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే గనుల వేలాన్ని అడ్డుకుంటాం

**- మూడవ రోజు కొనసాగిన ఏఐటియుసి రిలే నిరాహార దీక్ష**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం కార్యాలయం ముందు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రిలే నిరాహార దీక్ష మూడవ రోజు బుధవారం కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని వ్యతిరేకిస్తూ ఈ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని వెంటనే మానుకోవాలని, తెలంగాణలోని కోయగూడెం, సత్తుపల్లి, శ్రావణపల్లి, కెకె 6 బొగ్గు బ్లాక్‌లను వెంటనే సింగరేణి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడోసారి గెలిచిన బిజెపి ఇప్పటికే అనేక కార్మిక వ్యతిరేక విధానాలను చేపట్టి, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసే విధంగా దొంగ చట్టాలను రూపొందిస్తుందని, తప్పుడు కార్మిక వ్యతిరేక విధానాలను మాని, తెలంగాణ బొగ్గు గనులను సింగరేణి కేటాయించని పక్షంలో ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే గనుల వేలాన్ని అడ్డుకుంటామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, ఉప ప్రధాన కార్యదర్శి వైవి రావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారత్నం, బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, బ్రాంచి ఉపాధ్యక్షులు అన్నారావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, నాయకులు ఎ.రవికుమార్, శంకర్, శ్రీనివాస్, అశోక్ గౌడ్, కుమార్, లింగయ్య, అశోక్, సురేష్, సంతోష్ తదితరులున్నారు.



# మొక్కలు నాటడంతోపాటు సంరక్షించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

**- టిఎస్ మోడల్ స్కూల్‌లో వన మహోత్సవం**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మొక్కలను నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గర్రెపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమవు తుందని, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 27లక్షల మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వన మహోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విధిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. మండలంలో లక్ష 25వేల మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి 6 పండ్ల, పూల మొక్కలు ఇవ్వడం జరుగుతుందని, ఇచ్చిన మొక్కలను ప్రతి ఒక్కరూ విధిగా నాటి మొక్కలను సంరక్షించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మిరాజమల్లు, బిరుదు కృష్ణ, కల్లెపల్లి జానీ, దామోదర్ రావు, చిలుక సతీష్, పులి వెంకటేశం, పులి అనూష, చక్రధర్, ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘునాథ్, ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 50వ డివిజన్ కార్పొరేటర్ గణముక్కుల మహాలక్ష్మి తిరుపతి దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం జరిగింది. స్థానిక స్వతంత్ర చౌక్‌లోని వారి ఇంటి వద్ద నుంచి లక్ష్మినగర్ మీదుగా స్థానిక పోచమ్మ గుడి వరకు శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల మధ్య డివిజన్ ప్రజలు బోనాలతో ఊరేగింపుగా వచ్చారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. రామగుండం ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ దీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

**- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామస్తులు గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతున్నాయని మంగళవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా స్పందించి, వైద్య, పిఆర్ అధికారులతో కలిసి బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ప్రజలకు విష జ్వరాలు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకొని, వైద్యులతో మాట్లాడి నియంత్రణకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో, వార్డుల్లో పర్యటించి, జ్వర పీడితులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. పరిసరాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా రోగాలు దూరమవుతాయని తెలిపారు. ప్రజలు డాకట్ల సూచనలు పాటించాలని, ఇంటి పరిసరాలలో బురదమయంగా మారకుండా, వర్షం నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వ్యాధులు సోకినట్లు అనుమానితులుంటే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సుదర్శన్, నూగిల్ల మల్లయ్య, సందనవేన రాజేందర్, మాజీ జడ్పిటిసి బండారి రాంమూర్తి, బూతగడ్డ సంపత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, నాయకులు కొమ్ము అభిలాష్, దొడ్డుపల్లి జగదీష్, కరుణాకర్, పోసాని మల్లేష్, సాగర్, శరత్, గజ్జెల కనకయ్య తదితరులున్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- మహిళా సాధికారత కో ఆర్డినేటర్ దయా అరుణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మహిళలు అన్ని రంగాల్లో తమ పాత్రను పోషించి, రాణించాలని మహిళా సాధికారత కో ఆర్డినేటర్ దయా అరుణ తెలిపారు. బుధవారం మహిళా సాధికారత కో ఆర్డినేటర్ దయా అరుణ పెద్దపల్లిలోని భవన నిర్మాణ కార్మికులకు మహిళా సాధికారత కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు సంబంధించి మహిళా హక్కులు, బేటీ బచావో బేటీ పఢావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడ పిల్లల పట్ల వివక్షత చూపవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత, ఫైనాన్షియల్ లిటరసీ ఎస్.సంధ్య, యాజమానులు సతీష్ బాబు, వెంకటపతి, ఇమ్రాన్ తదితరులున్నారు.



# ఆశాకార్యకర్తలకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలి

## మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

మానకొండూర్, ప్రభాతవార్త :

ఆశా కార్యకర్తలకు రూ.26వేల రూపాయల కనీస వేతనం ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయు జిల్లా నాయకుడు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. బుధవారం ఆశా కార్యకర్తల డిమాండ్ డే సందర్భంగా మండల ఆశా కార్యకర్తలు మానకొండూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా నాయకుడు సుంకరి సంపత్ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి ఆశాకార్యకర్తల హక్కులను పూర్తిగా విస్మరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పరీక్షలకు, ఎన్నికలకు సర్వేలకు ఆశాకార్యకర్తలతో పనిచేయించుకొని వారికి టీఏడీఏలు వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడికి గురిచేస్తుందన్నారు. 45వ ఐఎల్సి సిఫార్సు అమలు చేసి కనీస వేతనం 26వేల రూపాయలు పీఎఫ్ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లందరికీ పే కమీషన్ ఏర్పాటు చేసి కనీస వేతనాలు అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆశాలు గత 33సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతాలలో, 19సంవత్సరాలుగా మైదాన ప్రాంతాల్లో సేవలందిస్తున్నారని, వారియొక్క సర్వీసును గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 2014నుండి నేటి వరకు వైద్యరంగానికి నిధుల కేటాయింపులు తగ్గించుకుంటూ వస్తుందని వైద్యరంగాన్ని పూర్తిగా ప్రైవేటు రంగం చేసే కుట్రపూరితమైన చర్యలు చేపట్టడం వలనే అందులో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి స్కీం వర్కర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైన ఈదుర్మార్గపు చర్యలకు బీజేపీ స్వస్తి పలకాలని అన్నారు. తెలంగాణ నుంచి ఎన్నికైన ఇద్దరు కేంద్ర మంత్రులు ఆశల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా 15రోజుల సమ్మె సందర్భంగా రూ.18000వేల రూపాయల వేతనం ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తే, ఆశాకార్యకర్తలకు కాంగ్రెస్ మద్దతు పలికిందని నేడు ప్రభుత్వంలోకి వచ్చాక పట్టించుకోవడంలేదని అన్నారు. ఆశల సమస్యలపై పరిష్కారం కాకుంటే సీఐటీయు ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం అవుతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షురాలు ఏ.లక్ష్మీ, మండల నాయకులురాలు కె.కవిత, కె.రోజా, బి.మౌనిక, బి.పద్మ, ఆర్.కనకతార, ఎల్ల భాగ్య, డి.రోజా, జి.అంజలి, స్వరూప, మండల ఆశాకార్యకర్తలు



# సీసీ కెమెరా ఆధారంగా దొంగను పట్టుకున్న పోలీసులు..

## నిందితుడికి వెయ్యి జరిమాన, ఎనమిది నెలలు జైలు శిక్ష
## పోలీస్ శాఖను అభినందిస్తున్న కొండాపూర్ గ్రామస్థులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నవంబర్ 2023లో గ్రామానికి చెందిన దరిపెల్లి లచ్చమ్మ అను ఒంటరి వృద్ధురాలిని గ్యాస్ కనెక్షన్ మంజూరి అయిందని, సిలిండర్ ఇవ్వటానికి ఫోటో దిగాలని, ఫోటోలో చెవులకు బంగారు ఆభరణాలు ఉండవద్దని నమ్మ బలికి మాయ మాటలు చెప్పిన అపరిచిత వ్యక్తి బంగారు ఆభరణాలతో పల్సర్ బైక్‌పై ఉడాయించాడు. ఇట్టి విషయంపై కేసు ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై బండి రాజేష్ సిబ్బంది సహాయంతో సీసీ కెమెరాల్లోని నిందితుడి దృశ్యాల ఆధారంగా వారం రోజుల పాటు పరిశోధించి దొంగను పట్టుకున్నారు. నాటి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో నిందితుడైన పర్వతం రాజును నేడు కోర్టులో హాజరు పరచగా ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ కరీంనగర్ గారు నేరస్తునికి 8నెలల జైలు శిక్షతో బాటు వెయ్యి రూపాయల జరిమాన విధించినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. వృద్ధురాలి బంగారు ఆభరణాలు అప్పజెప్పడంతో బాటు శిక్ష పడే విధంగా కృషి చేసిన చిగురుమామిడి పోలీస్ శాఖను మండల ప్రజలతో బాటు కొండాపూర్ గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్ధులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, సమీపంలోని ఇరుగు పొరుగు వారు వృద్ధులపై మానవతా దృక్పథంతో నిఘా వేసి ఉంచాలని ఎస్సై బండి రాజేష్ కోరుతున్నారు.



# డ్రగ్స్‌కు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు..

## -ఎక్సైజ్ సీఐ బాబా

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా తమ జీవితాలను బంగారు మయం చేసుకోవాలని,డ్రగ్స్ కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని,ఎక్సైజ్ సీఐ బాబా,ఎస్సై భారతి సూచించారు.నేటి సమాజంలోవిద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కలెక్టర్ఆదేశాల మేరకు కళాశాలల్లో,స్కూల్స్ లలో మాదకద్రవ్యాల వినియోగం,దుష్పరినామాలపై అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా అలుగునూర్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోబుధవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.అనంతరం విద్యార్థులకు సూచనలు అందజేసి మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్,కానిస్టేబుళ్ల నరేష్,సురేష్,నవత,వంశీ,కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్,ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.




# చొప్పదండి వార్త

## మోడల్ స్కూల్ ఆరవ తరగతిలో...
## మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 12న ప్రవేశ పరీక్ష

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్‌లో గల మోడల్ స్కూల్లో ఈ విద్యా సంవత్సరానికి గాను ఒక్క ఆరవ తరగతిలో మాత్రమే మిగిలి ఉన్న సీట్లకు గాను ఈ నెల 12వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మోడల్ స్కూల్ నందు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ గతంలో ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని వారు నేరుగా ఇట్టి ప్రవేశ పరీక్షకు హాజరు కావచ్చని తెలిపారు. కేవలం భర్తీలో మిగిలిన సీట్ల కోసం మాత్రమే ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని, చిగురుమామిడి మండల విద్యార్థులు మాత్రమే ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులని ప్రిన్సిపాల్ తెలుపుతున్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చాలి..

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్,ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయు మండల అధ్యక్షురాలు నాయినిరజిత అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కోర్కేల దినంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..ఎన్‌హెచ్ స్కీం బడ్జెట్ పెంచాలని,ప్రయివేటీకరణ చేయకూడదని ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు.వెంటనే రైతు భరోసా యివ్వాలని,18 సంవత్సరాలు నిండినప్రతి మహిళకు 2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశలకు ఎగ్జామ్స్ పెట్టాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు.ఆశలకు కనీస వేతనం 26000,లు ఇవ్వాలన్నారు.ఉపాధికార్మికులకు రోజు కూలి 600 ఇవ్వాలని,సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్‌జిల్లాకార్యదర్శి కల్వ సురేష్ యాదవ్,కమదం వెంకట లక్ష్మీ,కిన్నెర జ్యోతీ,బొర్ర అనిత,కడె లక్ష్మీ, కవ్వంపల్లి స్వప్న,అడిచెర్ల రజిత,గాజుల భవానీ,ఎం,స్వరూప,ఎం మమత, రమ,కె అరుణ,ఎం.లలిత,ఎం.రాజేశ్వరి,,జి.సరోజ,ఎస్ పద్మా ఆశ కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు

### హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలో బుధవారం గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని 10వ వార్డు నుంచి గంగపుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించగా,జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకున్నారు.అనంతరం గంగమ్మ తల్లికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అండగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిరికొండ భారతి,మహిళలు,గంగపుత్ర సంఘం కార్యవర్గ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడి బదిలీతో కన్నీటి పర్యంతమైన విద్యార్థులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పని చేసిన కదారి నరేష్ బదిలీపై బోయినపల్లి మండలం జగ్గారావుపల్లె పాఠశాలకు బదిలీపై వెళ్లగా, నరేష్



బుధవారం చందుర్తి పాఠశాల నుంచి రిలీవ్ కాగా, పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యార్థులు కన్నీరు మున్నీరయ్యారు. నరేష్ నే ఉపాధ్యాయుడు ప్రతి రోజూ చిన్నారులతో కలిసి మెలిసి ఉంటూ బదిలీపై వెళ్లడంతో విద్యార్థులు బావోద్వేగానికి గురయ్యారు. చిన్నారుల కంట తడిని చూసిన ఉపాధ్యాయుడు నరేష్ సైతం కన్నీరు పెట్టుకోవడం గ్రామస్తుల్ని చలించింది. ఇదే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వికృతి లక్ష్మీనారాయణ గత 15 రోజుల క్రితం వేములవాడ పట్టణానికి బదిలీ అయ్యాడు. మంచి పేరు ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీ కావడంతో చందుర్తి పాఠశాల పూర్వ వైభవం కోల్పోయే అవకాశం ఉంది.

# నర్సింగాపూర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ వారు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని పాఠశాలల తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కవితలు, పోస్టర్ తయారీ పోటీలు, పర్యావరణ అవగాహన జిల్లా ఉత్సవాలు మంగళవారం వెంకం



పట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ ఉత్సవాలలో విద్యార్థులు ఈ సంవత్సరపు పర్యావరణ దినోత్సవ అంశం అయినటువంటి 'భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోగలడం' అను శీర్షిక మీద అద్భుతమైన పోస్టర్లు, సందేశాత్మకమైన కవితలను స్వయంగా తమ పిల్లల చేతులతో కళాత్మకంగా రూపొందించారు. కవితలలో జడ్పిహెచ్ఎస్ నర్సింగాపూర్ పాఠశాల విద్యార్థినీ అక్షయ ప్రతిభ కనబరిచింది. విజేతలతోపాటు, ప్రోత్సాహక బహుమతులు గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి రఘుపతి, డిఎస్ఓ పాముల దేవయ్య ప్రశంసా పత్రాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా గోనె బాల్ రెడ్డి, గడ్డం శంకర్, సాన బాబు వ్యవహరించారు. నర్సింగాపూర్ పాఠశాలలో విద్యార్థి అక్షయను ప్రధానోపాధ్యాయులు జితేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా డ్రైనేజీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ముత్యాల నారాయణ ఇంటి వద్ద డ్రైనేజీ ప్రమాదకరంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. భారీ వాహనం వెళ్లడంతో డ్రైనేజీ, సిసి రోడ్డు పగిలిపోయింది. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాహనదారులు కూడా ప్రమాదాల భారీన పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రమాదకరంగా మారిన సిసి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వేములవాడ వార్త

# పార్టీ సిద్ధాంతం, ధర్మం కోసం అహర్నిషలు కష్టపడి పని చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే పని తీరుపై ప్రజల పక్షాన పక్షాన బిజెపి పోరాటం చేయాలి**

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పార్టీ సిద్ధాంతం, ధర్మం కోసం అహర్నిషలు కష్టపడి పని చేయాలని బిజెపి నాయకులకు, కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజక వర్గంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసిన ఓటర్ మహాశయులకు, అలాగే కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం సభ నిర్వహించారు. సభకు ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ధీటుగా పార్లమెంట్ ఎన్నికల్లో సంచలన తీర్పు ఇచ్చిన ప్రజలకు, కష్టపడి పని చేసి ప్రతి కార్యకర్త, నాయకునికి ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ప్రాంతంలో బిజెపి పుంజుకోవడంలో కార్యకర్తల కృషి చాలా ఉందని అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కార్యకర్తలు సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా, ఎంపిటిసిలుగా, మున్సిపల్ కౌన్సిలర్లుగా పోటీ చేయాలని కోరారు. బిజెపి పార్టీ కోసం బూత్ స్థాయిలో, గ్రామ స్థాయిలో వెళ్లి శక్తి మేరకు కష్టపడాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ చల్ల నారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, గొట్ట ముక్కుల సురేష్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశం, పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, అసెంబ్లీ ప్రభారి ఆర్ముల్ల పోచం, నాయకులు మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, కుకట్ల నాగరాజు, కరెంగుల శ్రీనివాస్, కొప్పుల మహేష్, పోల్సాని సంపత్, కౌన్సిలర్ రాజ మహంత, ఒల్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్ తదితరులున్నారు.




# ఘనంగా టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ టిఎన్‌జీవోల సంఘం కార్యదర్శి మేనేని సందీప్ రావు అధ్యక్షతన కలెక్టరేట్‌లో బుధవారం వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో 50 మంది మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. అనంతరం టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్‌చే జన్మదిన కేకును కట్ చేయించారు. పలువురు ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ అందరూ ఉద్యోగులు తనపై చూపెడుతున్న అభిమానానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటిని త్వరలో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోల సంఘం కార్యదర్శి కోశాధికారి శ్రీనివాస్, పిస్క సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, ప్రవీణ్, సురేష్, అంజి, కొమురయ్య, అనిత, స్వప్న, సునీత, టిఎస్ ఎన్‌పిడిసిఎల్ సుదర్శన, డిటిఓ కరుణాకర్, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తూం రవీందర్ తదితరులున్నారు.



# తెలంగాణ మినమం వెజేస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్ కార్మిక కమిషనర్, అంజయ్య భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మినిమం వెజేస్ బోర్డు చైర్మన్‌గా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పదవీ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లు పాల్గొన్నారు. కార్మిక కమిషనర్ అంజయ్య భవన్‌లో కృష్ణా ఆదిత్య డైరెక్టర్ ఆఫ్ లేబర్ ఎంప్లాయ్మెంట్ ఐఎఎస్‌చంద్రశేఖర్ జాయింట్ లేబర్ కమిషనర్, ఐఎన్‌టియుసి నాయకుల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర మినిమం వెజేస్ బోర్డు



చైర్మన్‌గా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లు తెలంగాణ రాష్ట్ర మినిమం వెజేస్ బోర్డు చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను పూలబొకేతో అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.






# మంథని పట్టణ పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం

**- రోడ్లపైన చెత్తవేసిన వారికి జరిమాన తప్పదు**

**- మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామి**

మంథని - ప్రభాతవార్త

వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని దీనిని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటి పరిధిలోని రోడ్లను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రోడ్లపైన చెత్తచెదారం వేసేవారికి జరిమాన విధిస్తున్నామని మంథని మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని పలువార్డుల్లో రోడ్లను డ్రైనేజీలను ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీపాదచౌక్‌లో రోడ్డుపైన చెత్తవేసిన



కిరాణదుకాణం యజమానికి రూ.500 జరిమాన విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డుల్లో పరిశుభ్రతకు పచ్చదనానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో సిబ్బందితో పాటు ప్రతిరోజు పర్యటిస్తు ఎప్పటికప్పుడు పరిశుభ్రతపైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని సీజన్‌వ్యాదులు ప్రబలకుండా ఉండేవిధంగా మున్సిపాలిటి పరంగా చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా డ్రైనేజీలను శుభ్రం చేయటంతో పాటు దోమల మందును పిచికార్ చేస్తున్నామని మురికి గుంటలు లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు..



పట్టణ ప్రజలు పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకునే విధంగా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఇంటిలోని చెత్తచెదారాన్ని మున్సిపల్ చెత్తబండిలోనే వేయాలని దుకాణాల యజమానులు రోడ్డుపైన చెత్త వేయకూడదన్నారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్దంగా రోడ్డుపైన చెత్తచెదారాన్ని వేసిన వారికి రూ.500 జరిమాన విధిస్తున్నామని ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు.

# పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి రెండవ స్థానంలో రావటానికి కృషిచేసిన బిజెపి కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్స్‌లో బిజెపి కార్యకర్త సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి దీటుగా పార్లమెంటు ఎన్నికల్లో సంచలన తీర్పు ఇచ్చిన కార్యకర్తలకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నాటికన్నా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ బాగా పుంజుకుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బిజెపి రా ష్ట్రంలోఅధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు బిజెపి పార్టీ నిత్యం ప్రజల మధ్య ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అభ్యర్థి గోమాస శ్రీనివాస్, చల్లా నారాయణరెడ్డి, పార్లమెంటు కన్వీనర్ వెంకటేశ్‌గౌడ్, కోకన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్, రాష్ట్ర కౌన్సిల్ కొండపాక సత్య ప్రకాశ్, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

మంథని - ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన తాము నిరంతరం పోరాటం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. బుధవారం దేశవ్యాప్త డిమాండ్ డేలో భాగంగా మంథనిలో కార్మికులతో ర్యాలీనిర్వహించి తాహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ బడావ్యాపార వేత్తలకు రాయితీలను కల్పిస్తూ కార్మిక వర్గాన్ని పెద్ద ఎత్తున లూటి చేసిందన్నారు. బొగ్గగనులను వేలానికి పెట్టి బడా పారిశ్రామిక వేత్తలకు అప్పగించిందన్నారు. బొగ్గగనులను సింగరేణికి కేటాయించాలని నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 6నెలల నుండి కార్మికుల ప్రయోజనాల కోసం ఏలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లిన కార్మికులు అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేసి తాహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, సిఐటియు నాయకులు బాపు రవి, చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గీట్ల జనార్ధన్‌రెడ్డి ఆశయసాధనకు కృషిచేద్దాం

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్ధన్‌రెడ్డి ఆశయ సాదన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. బుధవారం గీట్ల జనార్ధన్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మార్కెట్ కమిటీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో మార్కెట్ కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తి గీట్ల జనార్ధన్‌రెడ్డి అని అన్నారు. మంథనిలో మహానీయుల విగ్రహాలు ఏర్పాటు చేసే క్రమంలోనే గీట్ల జనార్ధన్‌రెడ్డి విగ్రహన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికోసం రైతుల కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేల్పుల గట్టయ్య, గొబ్బూరి వంశీరాజ్, సింగిల్‌విండో డైరక్టర్ రాజుగౌడ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# తంగళ్ళపల్లిలో ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

**- ప్రజల ఆదరణ కలిగిన నేత కేకే మహేందర్ రెడ్డి**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల అధ్యక్షుడు టోనీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాజకీయంగా మరింత ఎదిగి సమాజ శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. మహేందర్ రెడ్డి వెన్నంటే ఉండి ఆయన నాయకత్వంలో పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, నాయకులు లింగాల భూపతి, నేరెళ్ల నరసింగం, భైరినేని రాము, మచ్చ శ్రీనివాస్, జూపల్లి రాజేశ్వర్ రావు, పెద్దూరు తిరుపతి, మునిగల రాజు, ఆసరి బాలరాజు యాదవ్, చుక్క శేఖర్, మోర లక్ష్మిరాజం, గుగ్గిళ్ల శ్రీకాంత్, వాసు, సత్తు శ్రీనివాస్, మందాటి తిరుపతి యాదవ్, భైరి



రమేష్, భరత్, చోటు, మిరాల శ్రీనివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, పరశురాములు, బాలసాని శ్రీనివాస్, బాలు, కటకం రాజశేఖర్, లింగం రాణి, హరిక రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కేకే బర్త్‌డే సందర్భంగా రక్తదానం చేసిన కాంగ్రెస్ నేతలు...

మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో తమ అభిమాన నాయకుని బర్త్ డే సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేకేపై ఉన్న అభిమానాన్ని ప్రేమను వారు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులకు నిధులు

**- గర్రెపల్లి టిఎస్ మోడల్ స్కూల్‌కు రూ.8.10లక్షల నిధులు మంజూరు**

**- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు మహిళా సంఘాలకు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరిచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంతో నిధులు పెద్ద ఎత్తున మంజూరు చేసి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటు పడుతుంది సుల్తానాబాద్ మండలంలోని టిఎస్ మోడల్ స్కూల్ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ.8లక్షల పది వేలు, కేజీబివి పాఠశాలకు లక్షా 40వేలు మంజూరు అయ్యాయి. పాఠశాలల్లో కిటికీలు, డోర్స్, మరుగుదొడ్ల రిపేర్, పైప్‌లైన్, కిచెన్ ఎక్స్‌టెన్షన్ గది, ఎలక్ట్రిషన్, టైల్స్, తాగునీరు తదితర మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, ఆ పనులను మహిళా సంఘాల అధ్యక్షురాల్లు, పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో కమిటీ పనులు చేసేందుకు అప్పజెప్పగా, పనులు కొనసాగుతున్నాయి. గతంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేయగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మార్చి అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరు చేస్తుంది. ఇప్పటికే పాఠశాలలు ప్రారంభమై నెల గడుస్తున్న ఆలస్యంగా నిధులు మంజూరు కాగా, త్వరితగతిన పనులు పూర్తయ్యేందుకు శరవేగంగా పనులు చేస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిధులతో ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పరిచి, విద్యార్థులకు మళ్లీ 10 ఏళ్ల వరకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుంది. గర్రెపల్లి టిఎస్ మోడల్ స్కూల్‌లో కొనసాగుతున్న పనులను బుధవారం ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరు చేసినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ ఎమ్మెల్యే విజయ రమణా రావుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రూప్ I పోటీ పరీక్షకు ఉచిత శిక్షణ కోసం జులై 19లోగా దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గ్రూప్ 1 పోటీ పరీక్ష శిక్షణ కోసం జులై 19లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ గ్రూప్ వన్ మెయిన్స్ పోటీ పరీక్షల కోసం మైనారిటీ కులాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించుటకు నోటిఫికేషన్ జారీ చేసిందని, శిక్షణ తరగుతులను అర్హులైన జిల్లా మైనారిటీలు ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, జైనులు, పార్శీలు తమ దరఖాస్తులను జులై 19లోగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ మూడవ ఫ్లోర్, జామియా నిజామియా కాంప్లెక్స్, గన్ ఫౌండ్రి, హైదరాబాద్‌లో సమర్పించాలని, జులై 22 నుంచి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని, మరిన్ని వివరాల కోసం 040-23236112 ఫోన్ నెంబర్ నందు పని రోజులలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రేపు ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పెద్దపల్లి పరిధిలో వివిధ కేసులల పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జులై 12న ఉదయం 11గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ శిరీష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనాలనుకునే వారు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన అప్ సెట్ ధరలో 50శాతం దరావత్తు డిపాజిట్ చేసి, వేలంలో పాల్గొనవచ్చని, డిపాజిట్ వాహనం వేలంలో రానివారికి తిరిగి ఇవ్వబడుతుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## రవీంద్ర ప్లేస్కూల్‌లో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని స్థానిక రవీంద్ర ప్లేస్కూల్‌లో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోషకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల నిర్వాహకులు సుమన్‌రావు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు అలంకరించడం వలన శరీరంలోని అనారోగ్య సమస్యలు ఇన్ఫెక్షన్లు తొలగిపోతాయని వేసవికాలంలో శరీరంలో పెరిగిన ఉష్ణోగ్రతలు గోరింటాకు చేతులకు అలంకరించడం వలన ఉష్ణోగ్రత తగ్గి ఆరోగ్యం బాగుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళ డైరెక్టర్లు బి.రజిత, బి.నీహారిక, జె.మౌనిక, బి.అజిత, ఉపాధ్యాయునీలు, మహిళ పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పచ్చిరొట్టె ఎరువులు రైతులకు లాభదాయకం- ఈఈఓ కిరణ్మయి

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో బుధవారం రోజున వ్యవసాయ విస్తరణా అధికారి జి.కిరణ్మయి పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ పంటను సందర్శించడం జరిగింది. నల్లరేగడి నేలలో వరి పంట వేసే



ముందు జీలుగ పంటను విత్తినట్లయితే నేలకు కావాల్సిన నత్రజని ఎరువుల మోతాదు తగ్గించవచ్చు అని అన్నారు. జీలుగ వేర్ల మీద ఉండే బొడిపెల మీద నత్రజని స్థిరికరించే బ్యాక్టీరియా ఉండడం వల్ల ఎకరానికి 24 కిలోలు యూరియా లభిస్తుందని తెలిపారు. అనంతరం నేవూరి శ్రీనివాస్, నేవూరి మల్లేశం, బీరయ్య ,రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. తధానంతరం చీమలపేట గ్రామంలో డ్రం సీడర్ ద్వారా వరి విత్తనమును నేరుగా విత్తుకోవచ్చని తెలిపారు. ఈ పద్ధతిలో సన్న రకాల అయితే 12- కిలోలు అవసరం అవుతాయని, దొడ్డు రకాలు అయితే, 18 కిలోల వరకు విత్తనం అవసరం ఉంటుందని తెలిపారు. వరుసలో విత్తనంకు 20 సెంటీమీటర్లు దూరం కుదురుకు కుదురుకు మధ్య 5-8 సెంటీమీటర్ల దూరం ఉండాలని తెలిపారు. అలాగే సమయం ఆదా ఆవుతుందని, ఒకరోజులో మూడు ఎకరాల వరకు వరిని నేరుగా విత్తుకోవచ్చు అని తెలిపారు.

## పురాతనమైన అయకట్టను పరిశీలించిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్ గ్రామంలో అతి పురాతనమైన అయకట్టను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అయకట్ట నిర్మాణ పనులకు అయ్యే ఖర్చును అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య బిఆర్ఎస్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితురాలికి అప్పగించిన జూలపల్లి పోలీస్ వారు

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన విలసాగరపు



సంజన అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడంతో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీస్ వారు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి బుధవారం రోజున జూలపల్లి పోలీసు వారు బాధితురాలికి ఫోన్‌ని అందజేశారు. ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ఎలిగేడు, ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంమ ర్యాకేల్‌దేవ్‌పల్లి పాఠశాలలు పనిచేసి పదోన్నతి పై బదిలీ అయినా ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ పి.భీమయ్యలను ఇదే



గ్రామానికి చెందిన పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడు కమలాకర్‌రెడ్డి, మాజీ పి.భీమయ్యలను ఇదే గ్రామానికి చెందిన పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు కమలాకర్‌రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నరేష్‌లు పూలమాలలు వేసి శాలువాలుతో ఘనంగా సన్మానించారు. ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. బదిలీపై ఇదే పాఠశాలకు వచ్చిన రవీందర్‌రావు, సుధాకర్, వసంతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వేణుకుమార్, మాజీ ఉపసర్పంచి అనిల్‌కుమార్‌గౌడ్ ,మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్త ఒదేశ్వారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

**- జూలపల్లి ఎంపీడీవో పద్మజ**

**జూలపల్లి, ప్రభాతవార్త :** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఆదర్శ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలపల్లి ఎంపీడీవో పద్మజ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భవిష్యత్తు, భద్రత కోసం వన సంరక్షణ చేయడం అత్యంత ఆవశ్యకమని సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ శ్రీలత, ఉపాధ్యాయు బృందం, విద్యార్థిని ,విధ్యార్థులు పాల్గొన్నారు.



# భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఎల్కతుర్తికి తరలించాలి



- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేత

**కమలాపూర్, ప్రభాత వార్త:** అసౌకర్యాలతో మారుమూల ప్రాంతంలో ఉండబడిన భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంను అన్ని మండలాలకు అందరికి అందుబాటులో ఉండే విధంగా ఎల్కతుర్తికి మార్చాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని, వరంగల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటి ఇన్స్పెక్టర్ జనరల్ సుభాషిని టిపిసిసి కో ఆర్డినేటర్ తవుటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విష్ణుదాస్ వంశీధర్ రావులు కలిసి వినతి పత్రం అందజేశారు. భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధీలో కమలాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ మండలాలు కలవు. భౌగోళికపరంగా ఈ మండలాలకు కేంద్ర బింధువుగా ఎల్కతుర్తి ఉన్నది కానీ ఇట్టి కార్యాలయం మారుమూలలోని భీమదేవరపల్లిలో ఉండడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ముఖ్యంగా కమలాపూర్ మండలానికి చెందిన రిజిస్ట్రేషన్ దారులు ఎక్కువ ఇబ్బంది పడాల్సి వస్తుంది. భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రేషన్ పరిధీలోని అన్ని మండలాల కంటే కమలాపూర్ మండలానికి సంబంధించి న రిజిస్ట్రేషన్స్ మేజర్ గా ఉంటున్నవి దీంతో ఎక్కువ ఇబ్బంది పడుతున్నది కమలాపూర్ మండల ప్రజలే. కనుక అట్టి కార్యాలయం ఎల్కతుర్తికి తరలిస్తే అక్కడ అందుబాటులో



సౌకర్యవంతంగా ఉంటుందని కోరుతున్నారు. సాంకేతికంగా ఎల్కతుర్తికి తరలించడం సాధ్యం కానీ పక్షంలో కమలాపూర్ మండలాన్ని హన్మకొండలో ఉండబడిన ఆర్ఓ రిజిస్ట్రేషన్ పరిధీలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం హన్మకొండ జిల్లా కేంద్రంగా విద్య, వైద్య, వ్యాపార పరంగా సంబంధాలు కలిగిన కమలాపూర్ మండల ప్రజలకు ఇట్టి మండల రిజిస్ట్రేషన్ హన్మకొండలో గల ఆర్ఓ రిజిస్ట్రేషన్ పరిధీలోకి మార్చితే కమలాపూర్ మండల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కోరుతున్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకోని వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని కోరారు.

# మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించన మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు అదేశించారు.వనమహోత్స వంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం దానికి కావాల్సి న ఏర్పాట్లు చేయడంపై పలు శాఖలతో బుధవారం జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన,పెరగక పోయిన వాటి స్థానంలో ఇప్పుడు వన మహోత్స వంలో భాగంగా నాటాలని పిలుపు నిచ్చారు. గతంలో నాటిన మొక్కలు తప్పకుండా జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. మొక్కలను నిత్యం పర్యవేక్షిస్తూ వాటిని సంరక్షించాలని అధికారులకు అదేశించారు. వన మహోత్స వంలో శాఖల వారిగా కేటాయించిన మొక్కల లక్ష్యాలని చేరుకోవాలని అన్నారు. జిల్లాకు మొత్తం 7లక్షల 58వేలు లక్ష్యాన్ని నిర్ణయించామని కలెక్టర్ వెల్లడించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డిఆర్డిఓ శేషాద్రి, డిఈవో రమేష్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి జితేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ లావణ్య జిల్లా అధికారలు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ రఘువరణ్



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వన మహోత్స వంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ రఘువరన్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని వెల్లుల్ల, బండలింగాపూర్, మేడిపల్లి గ్రామాలలో వన మహోత్సవ సంబంధించిన కార్యక్రమాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) రఘువరణ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, సరైన విధంగా మొక్కలకు నీరింధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో వోదెల రామకృష్ణ, ఎంపీఓ మహేశ్వరెడ్డి, ఏపీవో తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను పర్యవేక్షించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు భద్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాగిరం శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, టీడీపీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**రామగిరి-ప్రభాతవార్త:** వన మహోత్స వం కార్యక్రమం క్రింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ సింగరేణి ఏరియా సెంటినరీకాలనీ లో ఉన్న ఆర్జీ-3 నర్సరీని సందర్శించి మొక్కను నాటారు.ఆర్జీ-3 నర్సరీలో పెంచుతున్న వివిధ భిన్న జాతుల మొక్కల వివరాలు,ఈ సంవత్సరం చేనట్టబోయే వన మహోత్స వంలో భాగంగా సింగరేణి ఆర్జీ-3 ఏరియాలకు నిర్దేశించిన 1,75,000 మొక్కలు ఎక్కడెక్కడ నాటుతారో,ఏ ఏ జాతులు నాటుతున్నారనే అంశాలను అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకన్నారు.పరిసర ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాలకు స్థానిక సింగరేణి కార్మికులకు ఏ రకమైన పండ్ల మొక్కలను పంచుతున్నారో అటవీ శాఖ డిప్యూటి జనరల్ మేనేజర్ ద్వారా తెలుసుకోని నర్సరీలో ఉన్నటు వంటి మొక్కలు చాలా ఆరోగ్యంగా ఉన్నాయని,విభిన్న జాతుల పూల మొక్కలు,పండ్ల మొక్కల పెంపకం,నర్సరీ మెయింటెనెన్స్ బాగా ఉందని అదనపు కలెక్టర్ అభినందించారు.అదేవిధంగా వన మహోత్స వం లో భాగంగా సింగరేణి చేపడుతన్న మొక్కలు నాటే కార్యక్రమం అందరికి ఆదర్శంగా ఉన్నదని,ఇదే ఒరవడిని కొనసాగించి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ నర్సరీ సందర్శించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సింగరేణి అటవీ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎం సుధాకర్, బానోత్ కర్ణ,రమణ,వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు,పోలీసు సిబ్బంది, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.












